RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY — తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 11 ISSUE NO : 11 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | శనివారం, జూన్ 28, 2025 Saturday, June,28,2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-

## త్వరలో రూ. 5కే..

# అల్పాహారం

### అన్నపూర్ణ భోజన కేంద్రాలపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..!

- 'ఇందిరా క్యాంటీన్లు'గా అన్నపూర్ణ కేంద్రాలు
- మెనూలో మార్పులు
- తాత్కాలిక షెడ్ల స్థానంలో శాశ్వత భవనాల నిర్మాణం

**హైదరాబాద్,జూన్, 27,తెలంగాణ దిశ:** **పేదలు, శ్రామికుల ఆకలి తీరుస్తున్న రూ.5 అన్నపూ ర్ణ భోజన కేంద్రాలు సమూల మార్పులకు సిద్ధమవు తున్నాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరే షన్ (జీహెచ్ఎంసీ) స్టాండింగ్ కమిటీ తీసు కున్న తాజా నిర్ణయం ప్రకారం, ఈ కేంద్రాల పేరును 'ఇం దిరా క్యాంటీన్లు'గా మార్చనున్నారు. కేవలం పేరు మార్పుకే పరిమితం కాకుండా, సేవలను విస్తరించి, సౌకర్యాలను మెరుగుపరిచేందుకు అధికారు లు చర్యలు చేపట్టబోతున్నారు. ప్రస్తుతం మధ్యాహ్నం మాత్రమే భోజనం అందిస్తున్న ఈ కేంద్రాల్లో, త్వరలోనే రూ.5కే ఉదయం అల్పాహారం కూడా అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజలకు మరింత పౌష్టికాహారం అందించే లక్ష్యంతో భోజనం మెనూను కూడా మార్పు చేస్తున్నారు.**

కొత్త మెనూ ప్రకారం,ప్రతి ప్లేట్‌లో 400 గ్రా ముల అన్నం, 120 గ్రాముల సాంబార్, 100 గ్రాముల కూర, 15 గ్రా ముల పచ్చడి ఉండేలా చూస్తారు.



ప్రస్తుతం చాలా అన్నపూర్ణ కేంద్రాలు తుప్పు పట్టిన రేకుల షెడ్లలో, పాడుబడిన గదుల్లో కొనసా గుతున్నాయి. ఈ నేప థ్యంలో,వాటిని శాశ్వత భవనాల్లోకి మార్చాలని జీహె చ్ఎంసీ నిర్ణయించింది. ఒక కమిటీని ఏర్పాటు చేసి, నివేదిక ఆధారంగా పనులు చేపట్టనుంది. భవి ష్యత్తు లో ఏర్పాటు చేసే క్యాంటీన్లతో పాటు, ప్రస్తుత కేం ద్రాల్లో కూడా ప్రజలు కూర్చుని తినేందుకు వీలుగా ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయాలని యోచిస్తున్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా కిరణ్ కుమార్ రెడ్డి ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ అన్నపూర్ణ కేంద్రాలను ప్రారంభించింది.

## జులై 10న రాష్ట్ర కేబినెట్..



### ముందస్తుగా మంత్రులకు సమాచారం

**హైదరాబాద్,జూన్ 27,తెలంగాణ దిశ:** సుపరిపాలన లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రివర్గ సమావేశాల నిర్వహణలో మార్పులు, క్రమబద్ధీకరణకు దారితీసేలా ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుంది. ఇకపై ప్రతి 15 రోజులకు ఒకసారి కేబినెట్ భేటీ నిర్వహించాలన్న ప్రభుత్వ నిర్ణయం ప్రకారం,తదుపరి సమావేశం జులై 10న జరగనున్నది. ఈ సమావేశంపై మంత్రులకు ఇప్పటికే ముందస్తుగా సమాచారం అందించడంతోపాటు, ఇకపై ఈ ప్రక్రియను విధిగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు మొత్తం 98 కేబినెట్ భేటీలు నిర్వహించగా, ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత 18 సమావేశాలు జరిగినట్లు అధికార వర్గాలు తెలిపాయి. పాలనా నిర్ణయాలు వేగంగా తీసుకునేందుకు, వాటి అమలుపై సమీక్ష నిర్వహించేందుకు ఈ సమావేశాలను నిరంతరంగా నిర్వహించాలని సీఎం సూచించారు. ఇప్పటివరకు కేబినెట్ ఎజెండా, టేబుల్ ఐటమ్స్ వంటి సమాచారం మంత్రులకు హార్డ్‌కాపీల రూపంలో అందించగా, ఇకపై ఈ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ రూపంలోకి మళ్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది.



#### రాష్ట్రంలో ఆదివాసీల హక్కులకు

## పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదే...

### మంత్రి సీతక్కకు మావోయిస్టుల వార్నింగ్..!

**హైదరాబాద్,జూన్ 27:** ములుగు జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులను పోలీసులు, అటవీ శాఖ అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని.. ఈ అంశంపై మంత్రి సీతక్క మాట్లాడటం లేదని విమర్శించారు. ఆదివాసీలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసినా.. మంత్రి సీతక్క మౌనంగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు మావోలు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన పెసా,1/70 చట్టాలను మంత్రి సీతక్క మరచిపోయారా? అంటూ మండిపడ్డారు. రాష్ట్రంలో ఆదివాసీలహక్కులకు పూర్తి బాధ్యత మంత్రి సీతక్కదేనని మావోయిస్టులు స్పష్టం చేశారు. జీవో నెంబర్. 49తో కుమురం భీమ్‌జిల్లాలోని 339 ఆదివాసీ గ్రామాలను ఖాళీ చేయించాలని ప్రభుత్వం చూస్తోందని..జీవో కా రణంగా రాష్ట్రంలో మూడు జిల్లాలు కనుమరుగ వుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

## 'అన్నపూర్ణ పథకం' పేరు మార్పు..

### హిందూ విశ్వాసాలకు అవమానం : బండి

**హైదరాబాద్,జూన్ 27,తెలంగాణ దిశ:** రూ.5 మిల్స్ పథకంఅన్నపూర్ణ భోజన కేంద్రాల పేరును 'ఇందిరా క్యాంటిన్'గా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ నిర్ణయంపై ప్రతిపక్ష పార్టీల నేతలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఎక్స్ వేదికగా బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆసక్తికర ట్వీట్ చేశారు. తెలంగాణ కాంగ్రెస్ మార్పుకు హామీ ఇచ్చిందని, కానీ 18 నెలల్లో అది చేసింది కేవలం పేరు మార్పు మాత్రమే.. అని విమర్శించారు. 'విశ్వవిద్యాలయాలు పేరు మార్చింది, ఆసుపత్రులు, నీటిపారుదల ప్రాజెక్టులు, అవార్డుల పేరు,ఫ్లైఓవర్ల పేరు, గృహ నిర్మాణ పథకం పేరు, వ్యవసాయ రుణ ప్రోత్సాహకాల పేరు, హరితహారం కార్యక్రమం పేరు, విభాగాల పేర్లు, అధికారిక నివాసం పేరు, తెలంగాణ తల్లి మారింది' అని పేర్కొన్నారు. ప్రస్తుతం వారు సిగ్గులేకుండా రూ.5 భోజన పథకాన్ని దైవిక దాత అన్నపూర్ణ దేవత నుంచి ఇందిరా గాంధీగా మార్చారని పేర్కొన్నారు. ఇది పాలన కాదు.. ఇది హిందూ విశ్వాసాలకు అవమానం.. అని ఆరో పించారు. కాగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ మహానగరంలో పేదల ఆకలిని తీర్చేందుకు రూ.5తో 'అన్నపూర్ణ భోజన పథకం' పేరిట స్కీమ్ తెచ్చింది.



#### దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన

## ఘనత పీవీది: సీఎం




**హైదరాబాద్,జూన్ 27,తెలంగాణ దిశ:** మాజీ ప్రధానమంత్రి, భారత రత్న, పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన సేవలను కొనియాడారు. జూన్ 28న పీవీ నరసింహారావు జయంతిని పురస్కరించుకొని, పీవీని ఆర్థిక సంస్కరణల పితామహుడిగా అభివర్ణించారు. 1991లో దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో ఆయన ప్రధానమంత్రిగా చేపట్టిన సరళీకృత ఆర్థిక విధానాలు భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, దేశ ప్రగతిని పరుగులు పెట్టించాయని పేర్కొన్నారు. దేశంలో ఆర్థిక స్థిరత్వానికి, విదేశీ మారక ద్రవ్య నిల్వల పెంపునకు పీవీ ఆర్థిక ప్రణాళిక దోహదపడిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. పీవీ బహుభాషా కోవిదుడు, దార్శనికుడు, మేధావిగా దేశంలోని వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించారని, తెలంగాణ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటిన మహనీయుడని కీర్తించారు.

## ప్రజా ఆరోగ్యం.. సంక్షేమానికి

### ప్రభుత్వం పెద్దపీట: మంత్రి కోమటిరెడ్డి



**హుస్నాబాద్,జూన్, 27,తెలంగాణ దిశ:** తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా ఆరోగ్యం.. సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని. పేదవారి ఆరోగ్య పరిరక్షణ తమ బాధ్యత అనివైద్య ఆరోగ్య, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో రూ.11.50 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 50 పడకల మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం. రూ.82 కోట్ల వ్యయంతో 150 పడకల వైద్యశాల.. రూ.77.20 కోట్ల వ్యయంతో కొత్తపల్లి నుండి హుస్నాబాద్ వరకు నాలుగు వరుసల రహదారి అభివృద్ధి పనులకు స్థానిక ఎంఎల్ఎ, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమ టిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి శుక్రవారం శంకుస్థాపన, ప్రారంభో త్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

అనంతరం బాలుర పాఠశాలలో ఏర్పాటుచేసి నసమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సమాజంలో మార్పు రావాలంటే విద్య, వైద్యం, నైపుణ్యం ఉండాలని అన్నారు. ప్రతి నియోజ కవర్గానికి ఒకనర్సింగ్ కాలేజీ అవసరం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 16నర్సింగ్ కాలేజీలు,950 సీట్లు ఏర్పాటు చేశామని, మరిన్ని నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మహిళల్లో మార్పుతో మళా సాధికారత రావాలని,తద్వా రా వ్యవస్థలో మార్పులు రావాలని హితవు పలికారు. హుస్నాబాద్ 250 పడకల ఆసుప త్రికి 50 సీట్లతో పిజి మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించనున్న సిఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు రాబోయే కొద్ది రోజులలోనే జిల్లాలోఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గత ప్రభుత్వం ఎన్నికల కోసం మొదలుపెట్టి వదిలేసిన ప్రతి పనిని పూర్తి చేస్తున్నామని తెలిపారు.

## మాటిచ్చి తప్పడం రేవంత్‌కు అలవాటే

### ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులతో హరీశ్



**హైదరాబాద్,జూన్ 27,తెలంగాణ దిశ:** కుటుంబ పోషణ భారంగా మారి రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. ఇవాళ పటన్‌చెరు లో ఆయనను ఆటో డ్రైవర్ల సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారంలోకి వచ్చాక ఆటో కార్మికుల జీవితం దయనీయంగా మారిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించి తమను మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను బీఆర్ఎస్ పార్టీ ముందుండి నడిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం హరీశ్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల వ్యవధిలో రాష్ట్ర వ్యాప్తంగా 142 మంది ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని.. అవన్నీ ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలేనని అన్నారు.

ఎన్నికల ముందు ఏడాదికి వారికి రూ.12 వేలు భృతి ఇస్తామన్న హామీ ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు. కానీ, ఇప్పుడెవరూ ఆటో కార్మికుల గురించి ఒక్క మాటైనా మాట్లాడడం లేదని అన్నారు.

ఆటోలు నడవక, బ్యాంకుల కిస్తీలు కట్టలేక ఆర్థికంగా వారు కుదేలవుతున్నా.. ఈ ప్రభుత్వానికి చీమ కుట్టి నట్టయినా లేదని చురకలంటించారు.

ఆటో కార్మికులు కుటుంబ పోషణ భారంగా మారి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందుహామీ ఇచ్చి.. అధికారంలోకి వచ్చాక మాట తప్పడం రేవంత్ రెడ్డికి అలువాటుగా మారి పోయిందని సెటైర్లు వేశారు. అసెంబ్లీ సాక్షిగా ఆటో కార్మికుల పక్షాన ప్రశ్నించింది బీఆర్ ఎస్ పార్టీయేనని అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం తాము ఎల్లప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆటో కార్మికులకు భద్రత కల్పించాలని తాము బీఆర్ఎస్‌పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. చనిపోయిన ఆటో కార్మికుల కుటుంబాలకు కనీసం రూ.10లక్షల ఆర్థిక సాయం చేయాలని.. ఒక్కో కార్మికుడికి బాకీ పడిన రూ.24వేలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## మల్లంపేటలో
# లారీ టైర్ కింద పడి బాలుడు మృతి




**కుత్బుల్లాపూర్, జూన్ 27, (తెలంగాణ దిశ) :** దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లంపేటలో శుక్రవారం ఉదయం జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం నిజామాబాద్ పట్టణానికి చెందిన రాజు భార్య, కుమారుడు అభిమన్య రెడ్డి ( 6)తో కలిసి మల్లంపేటలోని ఆకాష్ లేఅవుట్లో అభిమన్య రెడ్డి స్థానిక గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్లో ఒకటవ తరగతి చదువుతున్నాడు. ప్రతిరోజు అభిమన్యుడి తల్లి బాబును తన స్కూటీపై స్కూలుకు దింపి వచ్చేది. రోజు మాదిరిగానే శుక్రవారం అభిమన్యు రెడ్డిని స్కూటీ ముందు భాగంలో కూర్చోబెట్టుకొని అతని తల్లి స్కూటీ నడుపుతుంది. స్థానిక మల్లంపేట పల్లవి పాఠశాల కూడలివద్ద కు రాగానే స్కూటీని టిప్పరు ఢీ కొట్టింది. దీంతో స్కూటీ ముందు భాగంలో కూర్చున్న అభిమన్య రెడ్డి స్కూటీ పై నుండి కింద పడిపోయాడు. కింద పడిపోయిన అభిమన్యు రెడ్డి పై నుండి టిప్పర్ వెనక టైరువెళ్లడంతో అభిమన్యు రెడ్డి కి తీవ్రమైన గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటనలో అభిమన్యుడి తల్లి మరో పక్కకు పడిపోయింది.



నిర్లక్ష్యంగాటిప్పర్‌ని నడిపి బాలుడి మృతికి కారకుడైన టిప్పర్ డ్రైవర్ పై దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేశారు. చిన్నప్రాయంలోనే తమ కళ్ళు ఎదురుగానే ఘోరమైన ప్రమాదం జరిగి బాలుడు మృతి చెందడంతో స్థానికంగా తీవ్ర విషాదం నెలకొంది. బాలుడు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నాగారంలో నేడు విద్యుత్తు సరఫరా
# అంతరాయం కలిగే ప్రాంతాలు

నాగారం, జూన్ 27 (తెలంగాణ దిశ) :నాగారం లో విద్యుత్తు లైన్లో పైన ఉన్న చెట్లను తొలగించేందుకు శనివారం పలు కాలనీలలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు నాగారం విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎ. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఇందులో భాగంగా శిల్పా నగర్ ఫీడర్ చక్రిపురం సబ్ స్టేషన్ నుండి 10:00 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. ఈ కారణంగా శిల్పానగర్, యెల్లారెడ్డి కాలనీ, సత్యనారాయణ కాలనీ రోడ్ నం 1 నుండి 12, శివ సాయి ఎన్ క్లేవ్, లోటస్ కాలనీ, జెడి ఎన్ క్లేవ్, ఓం సాయి నగర్, కేబుల్ కాలనీ, బాల్ రాజ్ రెడ్డి నగర్, మారుతీ గార్డెన్స్, తిరుమల రాఘవేంద్ర నగర్, ప్రభాకర్ ఎన్ క్లేవ్, ఓల్డ్ మోడీ, బౌద్ధనగర్, మల్లికార్జున నగర్, అన్నపూర్ణ కాలనీ, శ్రీనివాస నగర్ లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. అదే విధంగా గాంధీనగర్ ఫీడర్ నాగారం సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి 5 గంటలవరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం




కలుగుతుందని తెలిపారు. ఈ కారణంగా గాంధీ నగర్, మాదిరెడ్డి మల్లా రెడ్డి కాలనీ, బిఎంఆర్ ఎన్క్లేవ్, వెస్ట్ గాంధీ నగర్, భవానినగర్, శివాలయం, శివానంద పురి కాలనీలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## వెన్నెలగడ్డ నుంచి లక్ష్మీ గంగా ఎన్ క్లేవ్ వరకు
# 60 ఫీట్ల రోడ్డు నిర్మాణాన్ని రద్దు చేయాలి

**కుత్బుల్లాపూర్, జూన్ 27, (తెలంగాణ దిశ) :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం132 డివిజన్ పరిధిలోని వెన్నెలగడ్డ సెంట్ ఆంథోని స్కూల్ నుండి వెన్న చెరువు కట్ట జీడిమెట్ల మీదుగా లక్ష్మీ గంగా ఎన్ క్లేవ్ వరకు నూతనంగా 60 ఫీట్ల రోడ్డు నిర్మాణాన్ని రద్దు చేయాలని స్థానిక నాయకులు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డికి శుక్రవారం సమర్పించిన పత్రంలో కోరారు. ఈ రోడ్డు నిర్మాణం వల్ల అనేకమంది ఆస్తులకు నష్టం జరుగుతుందన్నారు. ఇండ్లను కూల్చి వేయవలసి వస్తుందన్నారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే ఈ విషయంలో న్యాయం చేయాలని వారు కోరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కోలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల



సంజీవ రెడ్డి, అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కౌశిక్, ఆర్గనిసింగ్ సెక్రటరీ రమణ రెడ్డి, రాఘవేందర్ రావు, సంతోష్ కుమార్ లక్ష్మి గంగా ఎన్ క్లేవ్ సంక్షేమ సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టిని తరలిస్తున్న
# లారీలు సీజ్..., రూ. 50 వేలు జరిమానా



కీసర, జూన్ 27, (తెలంగాణ దిశ) :కీసర మండల పరిధిలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీలను శుక్రవారం కీసర తహసిల్దార్ అశోక్ కుమార్ సీజ్ చేశారు. ఒక్కో లారీకి రూ.10 వేల చొప్పున నాలుగు లారీలకు గాను రూ. 40 వేలు, ఒక హిటాచీకి రూ. 20 వేలు(మొత్తం రూ. 60 వేలు) జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా మట్టిని తరలిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మట్టిని తరలించే వారిపై కేసులు నమోదు చేస్తామని అన్నారు. పట్టుబడిన వాహనాలకు రూ. లక్ష వరకు జరిమానా విధిస్తామని తెలిపారు. అదే విధంగా పట్టుబడిన వాహనాల యజమానులపై బైండోవర్ కేసు నమోదు చేసి వారిని జిల్లాలోని అన్ని తహశీల్దార్ కార్యాలయాలకు, జిల్లాలో గల అన్ని పోలీసు స్టేషన్ లకు తిప్పడం జరుగుతుందని అన్నారు.

## షార్ట్ సర్క్యూట్ కారణంగా గుడిసె దగ్ధమైన
# బాధితులకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం

**నాగారం, జూన్ 27, (తెలంగాణ దిశ) :** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వెస్ట్ గాంధీనగర్ రోడ్ నెంబర్ వన్ లో షార్ట్ సర్క్యూట్ కారణంగా గుడిసె దగ్ధమైంది. శుక్రవారం బాధితులను నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్, బిజెపి నాయకులు కౌకుట్ల చంద్రారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. వారికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చర్య తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజ్జా శ్రీనివాస్ గౌడ్, బిజెపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## దమ్మాయిగూడ వాయు శక్తి నగర్
# రోడ్డుకు మరమ్మత్తులు

### తెలంగాణ దిశ కథనానికి స్పందన










దమ్మాయిగూడ , జూన్ 27, (తెలంగాణ దిశ) :దమ్మాయిగూడ వాయు శక్తి నగర్ రోడ్డుకు ఎట్టకేలకు మరమ్మత్తులు చేపడుతున్నారు. ఈ రోడ్డు దుస్థితిపై ఈనెల 5వ తేదీన తెలంగాణ దిశ తెలుగు దినపత్రికలో "డ్రైనేజీల నిర్మాణం కోసం రోడ్డు తవ్వకాలు..!"దమ్మాయిగూడ వాయు శక్తి నగర్ రోడ్డులో అడుగడుగునా గుంతలు..ప్రయాణికుల అవస్థలు.., పట్టించుకోని పాలకులు... నిత్యం అవస్థలు పడుతున్న సుమారు 15 కాలనీల ప్రజలు" శీర్షికతో ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. గత రెండు రోజుల నుంచి రోడ్డు మరమ్మతు పనులు జోరుగా జరుగుతున్నాయి. ఇటీవల కాలనీకి ఇచ్చిన డ్రైనేజీ కారణంగా ప్రధాన రోడ్డు పెద్ద మొత్తంలో తవ్వి వేశారు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. అదేవిధంగా అనేక గృహాలు, వ్యాపార సముదాయాల ముందు డ్రైనేజీ వాటర్ పైపులను కోసం జరిపిన తవ్వకాలతో రోడ్డు చిన్నాభిన్నమైంది. దీంతో రాకపోకలు సాగించే పాదాచారులు, వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని "తెలంగాణ దిశ" అధికారులకు దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో మరమ్మతులు ప్రారంభమయ్యాయి. రోడ్డు మరమ్మత్తులు చేపడుతూ ఉండడం పట్ల స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రోడ్డు స్థితిగతులను అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన "తెలంగాణ దిశ"ను పలువురు అభినందించారు.

## ఘనంగా సారెగూడెం బంగారు మైసమ్మ
# ఆరవ వార్షికోత్సవ వేడుకలు

కుత్బుల్లాపూర్, జూన్ 27, (తెలంగాణ దిశ) :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని డి.పోచంపల్లి మున్సిపాలిటీ సారెగూడెంలో శ్రీ శ్రీ బంగారు మైసమ్మ దేవస్థానం ఆరవ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేదపండితుల ఆశీర్వచనాల మధ్య ఆలయ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాసరెడ్డి, డి.పోచంపల్లి మాజీ కౌన్సిలర్ యం.రాము గౌడ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నాగరాజు, సదానందం, యాదగిరి, మచ్చుంధర్ రావు, కొల్తూరు మల్లేష్, శంకర్, రాజు, కె. శ్రీశైలం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సెక్యూరిటీ కార్మికుడికి వేతనం అంద జేత

**కుత్బుల్లాపూర్, జూన్ 27, (తెలంగాణ దిశ) :**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం "కిడ్జ్ ఫెసిలియస్ మేనేజ్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ" లో గాజులరామారం పరిధిలో నాదిష్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి సెక్యూరిటీ సూపర్ వైజర్ గా పని చేశాడు. కొన్ని అనివార్య కారణాల వల్ల పని మానేశాడు. ఈ సంవత్సరం మార్చి నెల వేతనం రూ. 24 వేలు రావాల్సి ఉండగా అవి ఇవ్వక పోవడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని అడిగినా నాదిష్ పట్ల నిర్లక్ష్యం వహించారు. దీంతో విసుగు చెందిన సెక్యూరిటీ కార్మికుడు నాదిష్ తోటి సెక్యూరిటి కార్మికుల ద్వారా బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిని సంప్రదించారు. దీంతో వెంటనే స్పందించిన ఆయన సెక్యూరిటీ ఏజెన్సీ యజమాన్యంతో



చర్చించి కార్మికుడికి రూ. 24 వేలు ఇప్పించారు. కార్మికుడు నాదిష్ మాట్లాడుతూ తనకు న్యాయం చేసిన రవికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన
## పోటోల ప్రదర్శనతో దోమల రకాలపై విద్యార్థులకు అవగాహన





**కుషాయిగూడ, జూన్ 27, (తెలంగాణ దిశ) :** సీజనల్ వ్యాధులపై కుషాయిగూడ ప్రాంగణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో సీజనల్ వ్యాధులపై శుక్రవారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా దోమ రూపాంతరాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని సూచించారు. అదే విధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చునని అన్నారు. శ్రీ సరస్వతి విద్యాపీఠం మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు కాశీ విశ్వనాథ్ ప్రధాన అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అధికారులను ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించి పుస్తకాలను అందజేసారు. కార్యక్రమంలో ఎగ్జిబిషన్ లో ఏర్పాటు చేసిన దోమల నిల్వలకు ఆవాసాలైన వస్తువులతో పాటు సేకరించిన దోమలపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమం అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ ఎంటమాలజీ ఏఈ డి. రమేష్, శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల ప్రధాన చార్యులు రాధిక తదితరులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ఆరోగ్య హక్కు చట్టం అవసరం

ప్రభుత్వం ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశాలను అనుసరించి ఆరోగ్యానికి సరిపడా బడ్జెట్ కేటాయింపులు చేయాలి. ప్రజలందరికి రక్షిత మంచినీరు, సమతుల ఆహారం అందించాలి. పటిష్ట ఆసుపత్రుల వ్యవస్థ, సరిపడ ఆరోగ్య, వైద్య సిబ్బంది, ఆసుపత్రులలో మౌలిక వసతులను కల్పించాలి. దీనితో పాటు ప్రజలందరికి అందుబాటు ధరల్లో మందుల లభ్యత మొదలగు నవన్నీ కల్పించడం ద్వారా రోగులకు ఉపశమనం కల్గించడం ప్రధానం గా ప్రభుత్వ బాధ్యత. కానీ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. మందుల ధరలను నియంత్రించే బాధ్యత నుండి అడ్డగోలుగా తప్పుకున్నది. అసలే వైద్య ఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ధరల పాలసీ రోగులపై మరింత భారం అవుతుంది. ఇటీవల ఏప్రిల్ 1వ తేదీ నుండి 800 రకాల మందుల ధరలు పెరగడం ఈ విధానంలో భాగమే. మందుల కంపెనీ యజమానులకు అనుకూల విధానాలు చేయడంలో మోడీ ప్రభుత్వం ఏ మాత్రం వెనకాడటం లేదు. ఈ ధరాఘాతం బి.పి, షుగర్ (పట్టిక) మాత్రమేగాక%ౌ%అన్ని రకాల వ్యాధులకు సంబంధించిన మందుల పైనా పడి ప్రజలు భారం మోయలేకున్నారు. ప్రభుత్వ విధానాలే అనుకుంటే%ౌ%ఇటు మందుల కంపెనీల అనైతిక వ్యాపార విధానాలు బజారులో పెచ్చుమీరుతున్నాయి. వైద్యులను, ఫార్మసీల యజమానులను ప్రలోభపెట్టడం, విపరీతమైన కమీషన్లు-ప్రోత్సాహకాలు ఇవ్వడం, విదేశీ యానాలు, ఖరీదైన బహుమ తులు ఇవ్వడం, బల్క్ పర్చేజ్ పేరుతో ఆసుపత్రులు, ఇన్‌స్టిట్యూషన్ల పర్చేజ్ పేరిట డిపార్టుమెంటు సిబ్బందికి విపరీతమైన లాభాల మార్జిన్లు ఆఫర్ చేయడంతోపాటు, బల్ల కింద లంచాల వరకు అన్ని రకాల అనైతిక చర్యలకు మందుల కంపనీల యాజమాన్యాలు పాల్పడుతున్నా యి. ఈ ఫార్మా కంపెనీల మందుల అమ్మకాల విధానాలపై చట్టపరమైన నియంత్రణ వుండాలని చాలా సంవత్సరాలుగా జన్ స్వాస్థ్య అభియాన్ (జె.ఎస్.ఎ), ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ రిప్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (ఎఫ్.ఎమ్.ఆర్.ఎ.ఐ), ఆల్ ఇండియా డ్రగ్ యాక్షన్ కమిటీ (ఎ.ఐ.డి.ఎ.సి) వంటి స్వచ్ఛంద సంస్థలు పోరాడుతున్నాయి. యుసిపిఎంపి ముసాయిదాను చట్టం చేసి, పటిష్టంగా అమలు చేసి, చట్టాన్ని ఉల్లంఘించే యజమానులను శిక్షించాలని పోరాడుతున్నాయి. కానీ కార్పొరేట్ అనుకూల మోడీ ప్రభుత్వం కనీసం యు.సి.పి.ఎం.పి పై పార్లమెంటులో చర్చించకుండా, దాన్ని చట్టంగా కాకుండా కేవలం కంటి తుడుపు చర్యగా స్వచ్ఛందంగానే ఈ కోడ్‌ని అమలు చేసుకోమని ఫార్మా కంపెనీలకు అప్పచెప్పింది. అంటే ఫార్మా కంపెనీ యజమానుల కమిటీ సభ్యులే మందుల మార్కెటింగ్‌లో కంపెనీలు ఈ కోడ్ అమలు చేసే రీతిని సమీక్షించి నివేదిక ఇస్తారన్న మాట. పర్యవసానంగా మందుల కంపెనీలు నిర్ద్వంద్వంగా రోగులను లూటీ చేసే పరిస్థితి ఇంకా పెరుగుతున్నది. యుసిపిఎంపి చట్టాన్ని అమలు చేసి రోగులకు ఉపశమనం కల్పించాల్సిన మోడీ ప్రభుత్వం చాలా ఉదాసీనంగా వ్యవహరించడానికి కారణం ఇటీవల ఎన్నికల బాండ్ల ద్వారా మందుల కంపెనీలు బిజెపికి కోట్ల రూపాయల నిధులు ఇవ్వడం. ఈ వ్యవహారం కంపెనీలకు ప్రభుత్వానికి మధ్య జరిగిన క్విడ్ ప్రో కో అని అర్థం చేసుకోవాలి. ఎస్‌బిఐ ఎలక్టోరల్ బాండ్ల డేటా గమనిస్తే మన దేశంలో కేవలం 9 బడా మందుల కంపెనీల యజమానులే బిజెపికి 400 కోట్ల రూపాయల ఎలక్టోరల్ బాండ్ల ద్వారా చందా ఇచ్చారు. ఇంకా చిన్నా పెద్దా కంపెనీలు కలసి ఎన్ని కోట్ల రూపాయల చందాలు ఇచ్చాయో తెలియాలి. ఇది పెద్ద స్కామ్. ఈ ఎలక్టోరల్ బాండ్లు ఇచ్చిన కంపెనీల జాబితాలోని ఒక కంపెనీయే చిన్న పిల్లల ప్రాణాలతో చెలగాటమాడే నాసిరకం మందులు తయారు చేసినట్టుగా ఇటీవల చాలా వార్తలు పత్రికల్లో రావడం చూశాం. యుసిపిఎంపి చట్టం అమలు లేకపోవడంవల్లే బాబా రాందేవ్ లాంటి వ్యాపారవేత్తలు బిజెపి ప్రభుత్వ వత్తాసుతో తమ పతంజలి ఉత్పత్తులపై తప్పుడు ప్రకటనలు, తప్పుడు మార్కెటింగ్ విధానాలతో ఇష్టారాజ్యంగా వ్యాపారాన్ని విస్తరించుకోవడం, దానిపై ఇటీవల సుప్రీం కోర్టు పతంజలి కంపెనీపై సీరియస్ అవ్వడం, పతంజలి కంపెనీ బహిరంగ క్షమాపణ చెప్పడం చూశాం. గణాంకాల ప్రకారం మన దేశంలో 47 నుంచి 50 శాతం వైద్య ఖర్చును ప్రజలు తమ జేబుల నుండే పెట్టుకుంటు న్నారు. అసలే ఒక పక్క ద్రవ్యోల్బణం పెరుగుతూ ప్రజల ఆదాయాలు తగ్గుతూ, పెరుగుతున్న నిత్యావసర ధరలు, విద్య, ఇతర రోజువారీ ఖర్చులు సగటు మనిషికి పెనుభారం అవుతుంటే ప్రభుత్వం%ౌ%రోగాల చికిత్సలు, మందులు ఇతర వైద్య ఖర్చులపై విపరీతమై జిఎస్‌టి పన్ను భారం వేస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజారోగ్య వేదిక (పిఎవి), జన్ స్వాస్థ్య అభియాన్ (జెఎస్ఎ) వంటి సంస్థలు ఆరోగ్య హక్కు చట్టంగా తేవాలని అప్పుడే ప్రజలందరికి వైద్య ఖర్చుల భారం నుండి ఉపశమనం కలుగుతుందని ప్రభుత్వాలను డిమాండు చేస్తున్నాయి. 2024 ఎన్నికల నేపథ్యంలో పిఎవి ఆరోగ్య హక్కు చట్టం ముసాయిదాని రూపొందించి అన్ని రాజకీయ పార్టీలకు పంపించింది. అలాగే తమ మ్యానిఫెస్టోలో ఆరోగ్య హక్కు చట్టంపై అన్ని పార్టీలు తమ విధానం తెలియజేయాలని డిమాండు చేసింది. కేవలం వామపక్ష పార్టీలు మినహా ఏ ఇతర రాజకీయ పార్టీలు సానుకూలంగా స్పందించలేదు. పాలక, ప్రతిపక్ష పార్టీలన్నీ హెల్త్ ఇన్సూరెన్సే సంజీవని అని ప్రజల్ని మభ్యపెడుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచన మేరకు ప్రతీ ప్రభుత్వం జిడిపిలో 5 శాతాన్ని బడ్జెట్ ప్రజారోగ్యంపై కేటాయించాలి. మన దేశంలో ప్రభుత్వాలు 1.5 శాతం-1.8 శాతం మించి కేటాయిం పులు చేయడం లేదు. ఇంత తక్కువ బడ్జెట్‌లో ప్రైమరీ ఆసుపత్రులను మొదలుకొని టెర్షియరీ కేర్ ఆసుపత్రుల వరకు ఉన్నత ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పించడం, మందులు/వైద్య పరికరాలు, ఆసుపత్రుల నిర్వహణ, అంబులెన్సుల నిర్వహణ, ఇన్ఫ్రాస్ట్రక్చర్, సరిపడ వైద్య ఆరోగ్య సిబ్బంది నియామకాలు, వారి జీతాలు%ౌ%ఎలా సాధ్యం? తక్కువ బడ్జెట్ కేటాయింపుల కారణంగానే ప్రైమరీ కేర్ మొత్తం నిర్వీర్యం అయ్యింది. ప్రభుత్వాలు ప్రజారోగ్య పరిరక్షణ బాధ్యత నుండి పూర్తిగా తప్పుకోడానికి ఆరోగ్య శ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి హెల్త్ ఇన్సూరెన్సు స్కీములను తీసుకొచ్చాయి. రోగుల భవిష్యత్ అంతా ఆసుపత్రుల యాజమాన్యాలు, ఇన్సూరెన్సు కంపెనీల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటుంది. ఇన్సూరెన్స్ విధానంలో ఆసుపత్రులు-ఇన్సూరెన్స్ కంపెనీలు కుమ్మక్కై మరింత దోపిడి చేసే అవకాశం ఉంది. కాగ్ నివేదిక ప్రకారం 2022-23లో ఆయుష్మాన్ భారత్ స్కీము అమలులో 13,51,299 కేసులు నకిలీవని తేల్చింది. ఈనివేదికపై మోడీ ప్రభుత్వం మౌనం వహించింది. లక్షల మరణాలు, ఆసుపత్రులలో ఆక్సిజన్ మొదలుకొని పడకలు, మందులు, వైద్య పరికరాల అందుబాటు, సిబ్బంది కొరత ఇలా ప్రతీ అంశంలో మన ఇన్సూరెన్సు మోడల్ ఆరోగ్య వ్యవస్థలో లోపాలు బయటపడ్డాయి.

# ఆర్‌ఎన్‌ఐ గుర్తింపు లేని పత్రికలపై వేటు..!

### - ఊహాజనిత వార్తలు రాసే పత్రికలపై చర్యలు తీసుకోండి...పిఆర్ జిఐ ఆదేశాలు - తెలంగాణ సమాచార పౌర సంబంధాల శాఖకు ఆదేశాలు .... త్వరలో డిపిఆర్‌ఓలకు ఉత్తర్వులు

తెలంగాణ దిశ బ్యూరో, జూన్ 27 :ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రంపై అసత్య వార్తలను ప్రచురిస్తూ, దేశంలోని ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛ హరించే విధంగా కొన్ని ఆర్‌ఎన్ఐ గుర్తింపు లేని పత్రికలు నిరాధార వార్తలను ప్రచురించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో అసంఖ్యకంగా పిడిఎఫ్ పత్రికలు సోషల్ మీడియా ద్వారా ఫేక్ వార్తలు సృష్టిస్తున్నాయని వీటిపై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కృష్ణ జిల్లాకు చెందిన సీనియర్ పాత్రికేయులు ఎస్. నరహరి నాగేశ్వర ప్రసాద్, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, న్యూ ఢిల్లీకి అప్పీలు చేయగా ప్రెస్ రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా సదరు ఫిర్యాదుపై లోతుగా అధ్యయనం చేసి ఆర్‌ఎన్ఐ, పిఆర్ జిఐ లేని పత్రికలపై వేటుకు రంగం సిద్ధం చేసింది. ఈ మేరకు పిఆర్ జిఐ కఠిన ఆదేశాలు జారీ చేస్తూ ఇక ముందు ఆర్‌ఎన్ఐ, పిఆర్ జిఐ గుర్తింపు లేని పత్రికల వార్తలను ప్రామాణికంగా తీసుకోవద్దని సూచించింది. తప్పుడు వార్తలు ప్రచురిస్తే చట్ట పరమైన చర్యలకు వెనకాడవద్దని, అలాగే పత్రిక భాషలో వాడాల్సిన పదాలు పూర్తి స్థాయిలో పొందు పరిచి ఉత్తర్వులు జారీ చేసింది. దీనిని గమనించి రాష్ట్ర, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు ఆర్‌ఎన్ఐ గుర్తింపు లేని పత్రికల పూర్తి సమాచారాన్ని సదరు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారులు సేకరించి రాష్ట్ర కార్యాలయాలకు పంపాలని ఆదేశాలు జారీ చేశారు.

# పార్కు స్థలంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపి వేయాలి

### తక్షణమే గోడ కూల్చివేత





**కుత్బుల్లాపూర్, జూన్ 27, (తెలంగాణ దిశ) :** జీడిమెట్లలోని సర్వే నంబర్లు 218, 214/%ూ% పరిధిలోని హుడా లే అవుట్ లో ప్రభుత్వ పార్కు స్థలాన్ని అక్రమంగా కబ్జా చేస్తున్న విషయాన్ని రుక్మిణి ఎస్టేట్స్ రెసిడెన్షియల్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి కాలనీ అధ్యక్షుడు శేఖర్ శుక్రవారం హైడ్రా కమిషనర్ ఎవి. రంగనాథ్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై రంగనాథ్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు వారు తెలిపారు. పార్కు స్థలంలో జరుగుతున్న అన్ని అక్రమ నిర్మాణాలను తక్షణమే నిలిపి వేయాలని, నకిలీ పత్రాలతో 1200గజాలపార్కు స్థలాన్ని 470 గజాలకు మార్చి కబ్జా చేసిన వారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా పబ్లిక్ పార్క్ కు చెందిన గోడను తిరిగి నిర్మించి, ఆ స్థలాన్ని ప్రభుత్వ కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్, చందు, బాలరాం, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా కాలనీ వాసులు వినతి పత్రం అందజేసి కాలనీకి వచ్చేలోపే పార్కులో ఆక్రమంగా నిర్మించిన నిర్మాణాన్ని జిహెచ్ఎంసి సిబ్బంది నేలమట్టం చేశారు. కాలనీ వాసులు ఆనందాన్ని వ్యక్తం చేసి హైడ్రా తీరును ప్రశంసిస్తూ కమిషనర్ రంగనాథ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# నేడు హరిదాసుపల్లిలో జేఏసీ పిలుపు మేరకు మహా ధర్నా

### జవహర్ నగర్ డంపింగ్ యార్డు బాధితులంతా తరలిరావాలి




**హైదరాబాద్, జూన్ 27, (తెలంగాణ దిశ) :** జవహర్ నగర్ డంపింగ్ యార్డు ప్రజల జీవన వేదికలపై ముప్పుగా మారిన నిర్మాణాలపై స్థానికులు గత కొంత కాలంగా తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తుండగా, అధికార యంత్రాంగం మాత్రం సత్యాన్ని దాచి తప్పుడు నివేదికల ద్వారా నిజాన్ని నిర్లక్ష్యం చేస్తోందని జేఏసీ ప్రతినిధులు ఆరోపిస్తున్నారు. జిహెచ్ఎంసి అధికారులు, రాంకీ సంస్థల యాజమాన్యం, కొంతమంది అధికార వర్గాలు కలిసి తప్పుడు సమాచారం ఎన్ టీజీ కోర్టుకు సమర్పించడం వల్ల ఇటు ప్రజలకు, అటు ప్రభుత్వానికి అనవసర ఆందోళనలు కలుగుతున్నాయని ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల ఆకాంక్షలను, హక్కులను ధైర్యంగా, శాంతియుతంగా తెలియజేసేందుకు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో జూన్ 28, శనివారం ఉదయం 9 గంటలకు హరిదాసుపల్లి వద్ద బహుళ జన సమావేశంతో కూడిన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ ధర్నాలో పిల్లలు, మహిళలు, వృద్ధులు, యువత అందరూ పాల్గొని తమ సమస్యలను సమిష్టిగా, న్యాయంగా ప్రస్తావించాలని జేఏసీ పిలుపు నిచ్చింది. ఇది రాజకీయ అంశం కాదని, జీవన ప్రాధాన్యత కలిగిన సమస్య అని, అందుకే అన్ని వర్గాల ప్రజలు తమకు అందుబాటులో ఉన్నంత మేరకు సంఘీభావంగా విచక్షణతో పాల్గొనాలని జేఏసీ విజ్ఞప్తి చేసింది. ఇప్పటికే ఈ వ్యవహారంపై ఎన్ టీజీ కోర్టులో విచారణ జరుగుతోన్న విషయం విదితమే. తుది తీర్పు ఈ ఏడాది ఆగస్టు 6న వెలువడనుంది. అంతకు ముందు జరిగే ఈ ధర్నా మన భావోద్వేగా లను, నిజాయితీగా ఎదుర్కొంటున్న సమస్యలను కోర్టు దృష్టికి తీసుకెళ్లేం దుకు ఎంతో కీలకమని జేఏసీ స్పష్టం చేసింది. "ఇది ఒక నిర్ణయాత్మక దశ. ఇప్పటికైనా మేల్కొని, ప్రజా బలం చాటితే తప్ప మన హక్కులు మనకు లభించవు. అందుకే ఒక్కొక్కరూ బాధితులా కాకుండా పోరాట యోధుల్లా ముందుకు రావాలి" అని జేఏసీ సభ్యులు స్పష్టం చేశారు. ఈ ధర్నా శాంతియుతంగా, చట్టబద్ధంగా జరుగుతుం దని, పోలీసులు, అధికారులు సహకరించాలని జేఏసీ విజ్ఞప్తి చేసింది. ప్రతి ఒక్క బాధితుడు ఈ ధర్నాలో పాల్గొనడం ద్వారా ఒక గొప్ప ప్రజా ఉద్యమానికి ఊపిరి పోసినవాడవుతాడని చివరిగా పేర్కొంది.

# బాలికలకు వరం.. మినీ గురుకులం




ధర్మారం: గిరిజన ఆవాసాల్లో బాలికల అక్షరాస్యతను పెంచేందుకు 1999-2000 విద్యా సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక గురుకులాలు ఏర్పాటయ్యాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నాలుగు గిరిజన గురుకులాల్లో ధర్మారం పాఠశాల ఒకటి. మండలంలో మూడు పంచాయతీలతో పాటు కొత్తూరు, కొత్తపల్లి గ్రామాల్లో ఎస్టీ జనాభా ఎక్కువగా ఉండటంతో మండలకేంద్రంలో మినీ గిరిజన గురుకులం ఏర్పాటు చేశారు. ఇక్కడ ఒక్కో తరగతికి 30 మంది చొప్పున అయిదు తరగతుల్లో 150 మంది చదువుకొనే వీలుంది. అయిదేళ్ల కిందటి వరకు ధర్మారంలోని పాతబస్టాండు ప్రాంతంలోని ప్రైవేటు భవనాన్ని అద్దెకు తీసుకొని నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం ఉన్న స్థానిక జక్కన్నపల్లిలోని సొంత భవనంలోకి మారింది. ధర్మారం మండలకేంద్రంలోని జక్కన్నపల్లి వద్ద కరీంనగర్-రాయపట్నం రహదారి పక్కన గురుకులానికి సొంత భవనం ఉంది. విద్యార్థులకు సరిపడా స్నానాల గదులు, సామూహిక మరుగుదొడ్లు, ఆట స్థలం ఉన్నాయి. స్నానాలకు వేడి నీటి వసతి ఉంది. శుద్ధి చేసిన తాగునీటిని అందిస్తున్నారు. అయిదుగురు ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, పీఈటీ ఉన్నారు. మెనూ ప్రకారం భోజనాలతో పాటు పడుకునేందుకు సరిపడా మంచాలున్నాయి. కంప్యూటరు విజ్ఞానాన్ని అందిస్తున్నారు. పాఠశాల ఆవరణలో బాలికలు ఆడుకునేందుకు వీలుగా జారుడు బల్ల, తిరుగుడు కుర్చీలు, ఊయలలు తదితర ఆట పరికరాలున్నాయి. చిన్నారులు అసౌకర్యానికి గురి కాకుండా అన్ని వసతులున్నాయి. ఈ విషయమై తల్లిదండ్రులకు వివరిస్తూ ప్రవేశాలు పెంచుతున్నాం. కార్పొరేట్ తరహాలో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందిస్తున్నాం. ధర్మారంతో పాటు పరిసర మండలాల చిన్నారులనూ చేర్చుకుంటాం. ఈ నెల 28 వరకు దరఖాస్తుకు అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి.

# 2400లీటర్ల నాటు సారా ధ్వంసం

కర్నూలు: కర్నూలు నగరంలోని, బంగారు పేటలో శనివారం నిర్వహించిన కార్డెన్ సెర్చ్ లో పట్టుబడిన 2400 లీటర్ల నాటు సారా బెల్లం ఊటను పోలీసులు ధ్వంసం చేశారని కర్నూలు జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ అన్నారు. ఉదయం జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కర్నూలు సబ్ డివిజన్ డిఎస్పీ కె. విజయ శేఖర్ ఆధ్వర్యంలో కర్నూలు రెండవ పట్టణ పోలీసులు , ెపోలీసులు దాడులు నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ దాడుల్లో 2 వేల 400 వందల లీటర్ల నాటు సారా ఊట బెల్లం ను ధ్వంసం చేశారు.

# స్వదేశీ ఆగమన శుభాకాంక్షలు



ఉప్పల్, జూన్ 27, (తెలంగాణ దిశ) :తెలంగాణ తెలుగు దేశం పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు, జిల్లా అడ హాక్ కమిటీ కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ అమెరికా యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకొని స్వదేశానికి తిరిగి వచ్చిన శుభ సందర్భంగా కాప్రా కు చెందిన తెలుగు తమ్ముళ్లు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ తెలుగు దేశం పార్టీ ఉప్పల్ నియోజక వర్గ అడ్ హాక్ కమిటీ మెంబర్, పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరు కొండ సతీష్ బాబు మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు, ఉప్పల్ అడ్ హాక్ కమిటి మెంబర్ రాములు యాదవ్, టీఎన్ఎస్ఎఫ్ మాజీ ప్రధాన కార్యదర్శి ఎం. శివానంద్ ఉప్పల్ డివిజన్ మాజీ అధ్యక్షుడు తిక్క ప్రకాష్, సీనియర్ నేతలు చల్ల పల్లి నాగేశ్వరావు, గొట్టిపాటి వెంకటేశ్వరరావు, గోబేరు రమేష్, కిషోర్, రాంబాబు, బొప్పన శ్రీనివాసరావు, బొక్కా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై నిర్లక్ష్యం..!



భీమవరం:అన్ని పట్టణాలకు విడతల వారీగా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేస్తోంది. వీటిని సకాలంలో ఖర్చు చేయాల్సిన బాధ్యత పురపాలక సంఘాలదే. ఇప్పటికే ఆయా పట్టణాలకు విడుదలైన నిధులతో చేపట్టిన పనులు పూర్తి చేయలేదు. అయిదేళ్లపాటు కొనసాగే ఆర్థిక సంఘం ముగిసే వరకు సద్వినియోగం చేయరు. ఆఖరిలో హడావుడిగా చేపట్టి మధ్యలో వదిలేస్తారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులదీ ఇదే పరిస్థితి. తాడేపల్లిగూడెంలో వ్యర్థాల బదిలీ కేంద్రాలను నాలుగు చోట్ల నిర్మించాలని నిర్ణయించారు. రెండు చోట్ల పనులు ప్రారంభించగా అసంపూర్తిగా మిగిలాయి. పట్టణంలో నిత్యం సేకరించే చెత్తను ఈ కేంద్రాల ద్వారా తడి, పొడిగా వేరుచేసి డంపింగ్ యార్డుకు తరలించాలన్న లక్ష్యం చెత్తలో కలిసింది. 2020-21 నుంచి ప్రారంభమైన 15వ ఆర్థిక సంఘం నిధులు ఇప్పటికి మూడు విడతలుగా ఆయా పురపాలికల బ్యాంకు ఖాతాల్లోకి చేరాయి. వీటిలో 40 శాతం అన్‌టైడ్‌గా పట్టణంలో ఏవైనా అభివృద్ధి పనులకు ఉపయోగించవచ్చు. మిగిలిన నిధుల్లో నీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణకు 30 శాతం చొప్పున ఉపయోగించాలి. 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాల్లో మంజూరైన నిధులతో చేయాల్సిన పనులు ఇంకా పూర్తికాలేదు. పట్టణాల్లో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. తడి, పొడి చెత్త సేకరణ సక్రమంగా జరగడం లేదు. డంపింగ్ యార్డులు లేవు. వ్యర్థాల నిర్వహణ కోసం గార్బేజ్ స్టేషన్లు అంటూ కొన్ని పట్టణాల్లో రూ.50లక్షలకు పైగా ఖర్చు చేసినా వాటిని పూర్తి చేయలేదు. పర్యవేక్షణ లేకపోవడంతో మురుగు, చెత్త తదితర సమస్యలు ప్రజలను ఏటా వెంటాడుతున్నాయి. భీమవరంలో శ్రీరామపురం నుంచి బలుసుమూడి మీదుగా భీమవరం మండలానికి వెళ్లే రహదారి ఇది. దీని అభివృద్ధికి ఆర్థిక సంఘం నిధులు కేటాయించారు. రూ.40 లక్షలతో తారుపొర వేయాల్సి ఉండగా ఆ పనులు చేపట్టలేదు. ఇప్పటికే గుంతల్లో రాళ్లు బంతుల్లా లేస్తున్నాయి.

# మద్యం దుకాణాల్లో నగదు రహిత విక్రయాలు..!



వీరవాసరం: దశలవారీగా మద్య నిషేధం అమలు చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన వైకాపా సర్కారు మాట తప్పింది. దశలవారీగా ధరలు పెంచుతూ మద్యంలో నాణ్యత తగ్గిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ వచ్చింది.మద్యం తయారీ సంస్థల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న బ్రాండ్లే ఎక్కువ. ఓవైపు నగదు రహిత సేవలు మాత్రమే చేయాలంటున్న అధికారులు అదే క్రమంలో కొనుగోళ్లు మాత్రం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూపర్‌వైజర్లు, సేల్స్‌మ్యాన్లకు ఆదేశాలు ఇవ్వడంతో ఏం చేయాలో దిక్కుతోచడం లేదని వారంతా వాపోతున్నారు. అయిదేళ్ల పాలనలో మద్యనిషేధం అమలు చేయకపోగా కూలీలు, నిరుపేదల ఉసురు తీసింది. తాజాగా మద్యం దుకాణాల్లో నగదు రహిత సేవలు ప్రారంభించింది. దీంతో రెండు రోజులుగా యూపీఐ సేవలు తెలియని కూలీలు బ్లాక్‌లోమద్యం కొనుగోలు చేసి మరింత నష్టపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏటా సుమారు రూ.1,500 కోట్ల మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. ఇందులో ఊరూ పేరూ తెలియని మద్యంతయారీ సంస్థల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న బ్రాండ్లే ఎక్కువ. ఓ వైపు నగదు రహిత సేవలు మాత్రమే చేయాలంటున్న అధికారులు అదే క్రమంలో కొనుగోళ్లు తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవాలంటూ సూపర్‌వైజర్లు,దుకాణాల వద్ద క్వార్టర్ సీసాలు కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమ మద్యం వ్యాపారం చేసే వారికి రెండు రోజులుగా కాసుల వర్షం కురుస్తోంది.

# కంటి చూపు కాపాడే లయన్స్

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి శస్త్ర చికిత్స చేయించుకునే స్తోమత లేని పేదలు.. మధ్య తరగతి వారెందరో కంటి సమస్యలతో బాధపడుతున్నారు. ప్రైవేటులో రూ.వేలల్లో ఫీజులు చెల్లించలేక, వైద్యంపై నమ్మకం లేక.. అలాగే ఉండిపోతున్నారు. అలాంటి వారికి మేమున్నామంటూ కంటిచూపును ప్రసాదిస్తోంది.. 'టీకేవీ రంగాచార్యులు-రంగనాయకమ్మ మెమోరియల్ లయన్స్ కంటి ఆసుపత్రి'. టీకేవీ రంగాచార్యులు-రంగనాయకమ్మలు మిర్యాలగూడలోని నల్గొండ రహదారిలో తమకున్న రూ.కోట్ల విలువైన సుమారు 3,400 గజాల స్థలాన్ని ఆసుపత్రి నిర్మాణానికి విరాళంగా ఇచ్చారు. అప్పటి లయన్స్ క్లబ్ ప్రతినిధులు ముడుంబై రామానుజాచార్యులు, ముక్కపాటి వెంకటేశ్వరరావు, రవీందర్‌రెడ్డి తదితరుల శ్రమ, దాతల సహకారంతో రూ.1.50 కోట్ల వ్యయంతో ఆసుపత్రి భవనం నిర్మించి, 2017 అక్టోబరులో సేవలు ప్రారంభించారు. దీన్ని మరో రూ.20 లక్షలతో ఇటీవల విస్తరించి శుక్రవారం ప్రారంభించారు. వేసవి అనంతరం కంటి శస్త్ర చికిత్సలనూ మొదలుపెట్టారు. 'సమష్టి కృషితో, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, దాతల చేయూతతో సేవలందిస్తున్నామ'ని ఆసుపత్రి, ట్రస్టు కార్యదర్శి ముక్కపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 48 వేల మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించగా.. మరో 4,200 మందికి ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేశారు. ఏటా వేసవిలో మూడు నెలల పాటు శస్త్ర చికిత్సలు నిలిపివేస్తారు. ప్రతి గురువారం 22 మందికి నల్గొండకు చెందిన డాక్టర్ పుల్లారావు




ఆధ్వర్యంలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేసి.. మరుసటి రోజు అద్దాలు, మందులు ఇస్తారు. శస్త్ర చికిత్సలకు ముందు రక్తపోటు, మధుమేహ పరీక్షలు కూడా ఉచితమే. ఆ ఆసుపత్రికి మిర్యాలగూడ, సూర్యాపేట, కోదాడ, హుజూర్‌నగర్, దేవరకొండ, నల్గొండ, నాగార్జునసాగర్, చౌటుప్పల్ ప్రాంతాలతో పాటు ఏపీలోని సరిహద్దు గ్రామాల నుంచి సైతం అనేక మంది వస్తుంటారు. ఆధార్, రేషన్‌కార్డు, ఫొటోలు తీసుకుని రిజిస్ట్రేషన్ చేయించి.. డాక్టర్ రాజు ఆధ్వర్యంలో సాధారణ పరీక్షలు, క్రాంతి, సంతోష్ ఆధ్వర్యంలో పరీక్షల అనంతరం శస్త్ర చికిత్సలకు పంపిస్తారు. 2018లో కుడి కంటిలో శుక్లాలు రాగా.. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్తే రూ. 40 వేల వరకు ఖర్చువుతాయన్నారు. ఇరుగు పొరుగు వారి సూచనతో మిర్యాలగూడలోని లయన్స్ ఆసుపత్రికి వెళ్తే ఉచితంగా శస్త్ర చికిత్స చేసి అద్దాలు ఇచ్చారు. ఈ ఆసుపత్రి వల్ల పేదలకు ఎంతో మేలు జరుగుతోంది.

# స్వచ్ఛత ఇంకెంత దూరం?

## ఇంటింటా చెత్త సేకరణకు వాహనాలు, సిబ్బంది కొరత

**ఇచ్ఛాపురం,తెలంగాణ దిశ:** జిల్లాలోని నగర, పురపాలికలు స్వచ్ఛ ప్రాం తాలుగా మార్చాలంటే ప్రభుత్వానికి ఇంకా చాలా చిత్తశుద్ధి అవసరం. శ్రీకాకుళం నగరపాలిక, ఆమదాలవలస, పలాస, ఇచ్ఛాపురం పురపాలి కల్లో రోజుకు 126 టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. ఇందులో 110 టన్నుల చెత్త సేకరిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. అయినా చాలా ప్రాంతాల్లో చెత్త కన్పిస్తోంది. సేకరించిన చెత్తను పూర్తిస్థాయిలో ప్రాసెస్ చేసేందుకు అనుకూలంగా డంపింగ్‌యార్డులను నవీకరించాల్సి ఉంది. యార్డుకు చేరిన చెత్తను విభజించి, కుండీలు, చప్టాల ద్వారా ఎరు వుగా మార్చేందుకు ఇంకా నిర్మాణాలు, వసతులు సమకూర్చాల్సి ఉంది. ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తి స్థాయిలో సేకరించి, మొత్తాన్నీ విశాఖపట్నం విద్యుదుత్పత్తి కేంద్రానికి పంపించాల్సి ఉండగా ఇందుకూ వాహనాల కొరత ఉంది. ఇచ్ఛాపురాన్నే తీసుకుంటే ఇక్కడ రోజుకు టన్ను పాలిథిన్ వ్యర్థాలను సేకరిస్తున్నారు. అంటే వారానికి ఏడు ట న్నులు కాగా పూర్తి స్థాయిలో సేకరిస్తే ఇది పది టన్నులకుపైనే ఉంటుంది. ఇందులో నాలుగు టన్నులు మాత్రమే విశాఖపట్నానికి పంపి స్తున్నారు. దాదాపు అన్ని చోట్లా ఇదే సమస్య ఉంది. రీసైకిల్ కాని పాలిథిన్ వ్యర్థాలు ఇంకా పెద్దమొత్తంలో కనబడుతున్నాయి. వీటి నిషేధాన్ని కఠినంగా అమలు చేయాల్సి ఉ ంది. కాలువలు, రోడ్లు, ఖాళీ ప్రదేశాల్లో వీటిని పడేస్తుండటంతో ఇబ్బందిగా మారుతోంది. నేషనల్ గ్రీన్‌కోర్ ఆదేశాల మేరకు రిసైకిల్



అయ్యే ప్లాస్టిక్ విశాఖ ప ట్నంకు తరలిస్తుండగా, రీసైకిల్ కాని ప్లాస్టిక్ ఎక్కడికక్కడే నిల్వ ఉండిపోతోంది. శ్రీకాకుళం నగరం చాపురం ప్రాంతంలోని ఓ వీధిలో రహదారిపై చెత్త నగరంలో పారిశుద్ధ్యం కోసం నెలకు సుమారు రూ.65 లక్షలు ఖర్చుచేస్తున్నారు. ఔట్‌సోర్సింగ్ పారిశు ధ్య సిబ్బంది 500 మంది, రెగ్యులర్ సిబ్బంది 73 మంది ఉన్నారు. గతేడాది విలీన పంచాయతీలు నగరపాలికలో కలిసిపోవడంతో మరో 150 మంది సిబ్బంది 42వాహనాలు ండగా మరో 15అవసర ముం ది. ఇక్కడ సేకరిస్తున్న చెత్తలో 25-30 టన్నులు విశాఖపట్నంలోని ఎనర్జీ ప్లాంట్‌కు పంపిస్తున్నారు, 25 టన్నుల వరకు స్థానిక ఖాజీపేటలోని వర్మీ కంపోస్టుతయారీ, బయోగ్యాస్ ప్లాంట్‌లకు తరలిస్తున్నారు. చెత్త సంపదకేంద్ర పూర్తిస్థాయిలో చాలకపోవడంతో దాన్ని అభివృద్ధి చేస్తున్నా రు. సిబ్బంది కొరతపై ఉన్నతాధికారులకు లేఖ రాశామని, అనుమతి రాగానే ఒప్పంద ప్రాతిపదికన కార్మికులను నియమించేందు కు చర్యలు తీసుకుంటామని కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు.

# బత్తాయి మార్కెట్‌లో దళారులదే రాజ్యం!



**హైదరాబాద్,తెలంగాణ దిశ:** హైదరాబాద్‌లోనే బత్తాయి పండ్ల మార్కెట్ ఉన్నప్పటికీ మార్కెట్‌లో ధరలపై అవగాహన లేని ఇక్కడి రైతులు తమ అమాయకత్వంతో దళారులనే నమ్ముతూ తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో బత్తాయి టన్ను ధర కనీసంగా రూ.30వేలు పలుకుతుండగా దళారులు రైతు వద్దకు వచ్చి టన్నుకు రూ.25వేలకే మాట్లాడుకుని లారీల్లో బత్తాయిని హైదరాబాద్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. మంగుసోకిన కాయలకు రేటు మరింత తగ్గిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. మరికొందరు వ్యాపారులు రైతుల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి నేరుగా ఢిల్లీ మార్కెట్‌కు తరలించి రెట్టింపు లాభాలు ఆర్జిస్తున్నారు. ఏడాదిపాటు కష్టపడి దిగుబడి సాధించే రైతుల కష్టార్జితాన్ని గద్దొచ్చి కోడిపిల్లను ఎత్తుకు పోయినట్లుగా దళారులు వచ్చి నాలుగు రోజుల్లో రెట్టింపు లాభాలను పొందుతున్నారు. ఇది గత నాలుగు దశాబ్దాలుగా సాగుతున్నా ఎందరో ప్రజాప్రతినిధులు ప్రయత్నించినా ప్రయోజనం కనిపించటం లేదు. నాలుగేళ్ల క్రితం నాటి మంత్రి జగదీష్‌రెడ్డి సహకారంతో నల్గొండలో బత్తాయి మార్కెట్ ఏర్పాటు చేసినా వ్యాపారులు ఇక్కడికి రాకపోవటం, దళారులు మార్కెట్‌ను ఆక్రమించడం దీంతో రైతులు కూడా హైదరాబాద్‌కు వెళ్లటం తదితర కారణాలతో మూతపడింది. దీంతో పరిస్థితి మొదటికి వచ్చింది. 1980లో ఇక్కడ ప్రారంభమైన బత్తాయి సాగు రెండు దశాబ్దాల్లో విస్తీర్ణం గణనీయంగా పెరిగి 3లక్షల ఎకరాలకు చేరుకుంది. తిరిగి వివిధ రకాల తెగుళ్లతో తోటలు ఎండిపోయి చాలా వరకు విస్తీర్ణం పడిపోయింది. 2016లో లక్ష ఎకరాలకు తగ్గిన బత్తాయి 2023లో 42వేల ఎకరాలకు చేరుకుంది. దళారుల బెడదతో ఆదాయం మరింత తగ్గిపోవటంతో రైతులు బత్తాయి సాగును క్రమంగా తగ్గించుకుంటూ వస్తున్నారు. ఇలాగే కొనసాగితే మరికొన్ని ఏళ్లలో జిల్లాలో బత్తాయి సాగు పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉంది. బత్తాయి మార్కెట్‌లో దళారీ వ్యవస్థ పోతేనే రైతులకు లాభం జరుగుతుంది. సరిగ్గా అవగాహన లేకపోవటంతో రైతులు మార్కెట్‌కు వెళ్లాలంటేనే భయపడుతున్నారు. రైతులకు దక్కాల్సిన లాభం దళారులే స్వాహా చేస్తున్నారు. దీంతో రైతు వ్యవస్థ కుదేలైపోతోంది. దీనికి ప్రభుత్వమే ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి. రైతులు తమ పంట దిగుబడులను పెంచుకునేందుకు సాగు మెళకువలతో పాటు తగిన ధరలకు బత్తాయిని అమ్ముకునేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. దళారులను నమ్మవద్దని చెబుతూనే ఉన్నాం. గత మార్చిలో సదస్సు నిర్వహించాం. ఎన్నికలు వచ్చినందున గ్యాప్ వచ్చింది. అలాంటి సదస్సులు త్వరలోనే ఏర్పాటు చేస్తాం.

# అక్రమ తవ్వకాలు అడ్డుకోలేరా..?


**నరసరావుపేట,తెలంగాణ దిశ:** మట్టి మాఫియా స్వార్థానికి కొండలు కరిగిపోతున్నాయి. అక్రమంగా తవ్వకాలు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. భారీయంత్రాలు పెట్టి రాత్రిపగలు తవ్వకాలు చేసి మట్టి తరలిస్తున్నారు. కొన్నాళ్లుగా నిరంతరాయంగా తవ్వకాలు జరుగుతుండటంతో కొండ ప్రాంతంలో భారీ గోతులు ఏర్పడి వర్షపునీరు నిలిచి చెరువును తలపిస్తోంది. ప్రజా ప్రతినిధి అండతో ఇద్దరు అనుచరులు యథేచ్ఛగా కొండను తవ్వుతున్నారు. అధికార పార్టీ అండతో యథేచ్ఛగా తవ్వకాలు సాగుతున్నాయి. భూగర్భగనులశాఖ నిఘా విభాగం అధికారులు ఆకస్మిక తనిఖీలు చేసి అక్రమ తవ్వకాలను నిర్ధారించి రూ.లక్షలు జరిమానా వేసినా తవ్వకాలు ఆగకపోవడం కొసమెరుపు. ఇదీ నకరికల్లు మండలం త్రిపురాపురం కొండలో అక్రమ తవ్వకాలు తీరు. నకరికల్లు మండలం త్రిపురాపురం కొండలో నాణ్యమైన గ్రావెల్ లభిస్తోంది. అద్దంకి-నార్కట్‌పల్లి రహదారికి సమీపంలోనే కొండ ఉండటం, మట్టి తవ్వకాల ప్రాంతం వరకు మార్గం ఉండటంతో భారీయంత్రాలు పెట్టి కొండను కొల్లగొడుతున్నారు. మండలానికి చెందిన ఇద్దరు స్థానిక అధికారపార్టీ నేతలు మట్టి తవ్వకాలు, తరలింపులో కీలకపాత్ర పోషిస్తున్నారు. మట్టితో వ్యాపారం చేస్తున్నారు. నరసరావుపేట పట్టణం పరిసరాల్లో ప్రైవేటు వెంచర్లు భారీగా రావడం వీరికి కలిసొచ్చింది. వెంచర్లలో రోడ్లు వేయడానికి లోతట్టు ప్రాంతాల్లో మట్టి పోసి చదును చేయడానికి వేల ట్రక్కుల మట్టి అవసరమ వుతోంది. ఇదే అదునుగా కొండను తవ్వి ప్రైవేటు వెంచర్లకు సరఫరా చేస్తున్నారు. రెవెన్యూ పొరంబోకు భూమి కింద కొండలో కొంత ప్రాంతం ఉండటంతో అక్కడ తవ్వుతున్నారు. ఇక్కడ మట్టిని నింపుకున్న టిప్పర్లు నకరికల్లు తహశీల్దారు కార్యాలయం మీదుగా నరసరావుపేట వెళుతున్నాయి. అయినా రెవెన్యూ యంత్రాంగం మట్టి లారీలను ఆపే ప్రయత్నం చేయడం లేదు. ఇటీవలే కొండ సమీపంలో ఒకరు అనుమ



తులు తీసుకుని తవ్వకాలు చేస్తున్నారు. మరో ఇద్దరు ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వి తరలిస్తున్నా చర్యలు తీసుకోవడానికి యంత్రాంగం మీనమే షాలు లెక్కిస్తోంది. రాజకీయ నేతల అండదండలు ఉన్నందున అటువైపు వెళ్లడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. రోజువారీగా ఎన్ని క్యూబిక్‌మీటర్లకు అనుమతులు తీసుకుంటున్నారు? ఇప్పటివరకు ఎంత పరిమాణానికి అనుమతులు తీసుకున్నారు? తవ్విన ప్రాంతంలో తరలించిన పరిమాణం ఎంత? అన్న లెక్కలు తీస్తే అక్రమాలు బహిర్గత మవుతాయి. త్రిపురాపురం కొండ కింది వైపు నుంచి భారీ యంత్రాలతో మట్టి తవ్వి తరలిస్తున్నారు. ఇవి కొన్నాళ్లు కొనసాగితే కొండ ఆనవాలు కోల్పోయే ప్రమాదం ఉంది. కొండ పైభాగానికి వెళ్లే కొద్దీ అటవీశాఖకు చెందిన అటవీప్రాంతం ఉంది. కొండకు ఒకవైపు నుంచి తవ్వకాలు చేస్తున్నారు. ఒక్కొక్క టిప్పరు రూ.6వేల నుంచి అమ్మకాలు చేస్తున్నారు. దూరాన్ని అనుసరించి ధర పెంచుతున్నారు. దీంతో తవ్వకాలు చేస్తున్న నేతలకు రూ.లక్షల్లో సొమ్ము జేబులోకి వెళుతోంది. అనుమతులు లేకపోవడంతో రాయల్టీ రూపంలోనూ ప్రభుత్వానికి ఆదాయం రావడం లేదు. స్థానిక నేతలకు మట్టి తవ్వకాలు కల్పవృక్షంగా మారడంతో ఎంత తవ్వుకుంటే అంత సొమ్ము అన్నట్లు కాసుల పంట పండుతోంది.

# అనుమతులకు సున్నం.. ఆంధ్రాకు ఖనిజం

**నల్గొండ,తెలంగాణ దిశ:** రాష్ట్రంలోనే అత్యధికంగా సున్నపురాయి నిక్షేపాలున్న జిల్లాలు నల్గొండ, సూర్యాపేట. వీటిలోని కృష్ణపట్టి ప్రాంతాలైన దామరచర్ల, పాలకవీడు, మఠంపల్లి, చింతలపాలెంలలో ఈ గనులున్నాయి. రెండు జిల్లాల్లోని తొమ్మిది క్లస్టర్లలో 216.82 చదరపు కిలోమీటర్ల మేర ఉన్న ఈ గనులను ఇటీవలే ప్రభుత్వం వేలం వేయాలని నిర్ణయించింది. అయితే వేలం వేసే సమయంలో అధికారుల పర్యవేక్షణ తక్కువకావడం తో ఇదే అదనుగా భావించి ఇక్కడి నుంచి అక్రమంగా నిత్యం ట్రాక్టర్లు, టిప్పర్లలో సున్నపురాయిని ఎలాంటి అనుమతుల్లేకుండా ఆంధ్రకు కొంత మంది అక్రమార్కులు తరలిస్తున్నారు. పాలకవీడులో గతంలో రైతుల పేరుతో తీసుకున్న లీజు పేపర్లతో ఆంధ్రలోని దాచేపల్లి ప్రాంతానికి ఇద్దరు గుత్తేదారులు గత కొంత కాలంగా ట్రాక్టర్లలో దాచేపల్లి, పిడుగురాళ్ల ప్రాంతానికి వాడపల్లి చెక్‌పోస్టు ద్వారా అక్రమ రవాణా చేస్తున్నట్లు సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. అక్కడి పరిశ్రమలకు ఒక్కో టిప్పర్‌ను సగటున రూ.50 వేల వరకు, ట్రాక్టర్‌ను రూ.10 వేల వరకు అమ్మి అక్రమార్కులు సొమ్ము చేసుకుం టున్నారు. ఎవరైనా అనుమతులపై ప్రశ్నిస్తే రైతుల పేరుతో ఉన్న పత్రాలు చూపిస్తున్నట్లు సమాచారం.



లోక్‌సభ ఎన్నికలకు ముందు వరకు సాగిన ఈ దందా గత కొంత కాలంగా స్తబ్ధుగా ఉంది. ఎన్నికలు ముగియడం, సున్నపురాయికి డిమాండ్ ఉండటంతో తిరిగి నిర్వహించేందుకు సదరు గుత్తేదారులు ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు చింతలపాలెం, మఠంపల్లి మండలాల నుంచి ప్రతి పక్షం రోజులకొకసారి టిప్పర్లలో సున్నపురాయి మట్టపల్లి బ్రిడ్జి ద్వారా ఆంధ్రాకు తరలుతోంది. అనుమతులు లేకుండా.. యథేచ్ఛగా సాగుతున్న ఈ దందాపై సంబంధిత అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి

# ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి


**నల్గొండ,తెలంగాణ దిశ:** ప్రజల అవసరాలకు అనుగుణంగానే నగరపాలక సంస్థ అభి వృద్ధి పనులు చేపడుతున్నదని నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. 13వ డివిజన్‌లో రూ. 13 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ ముగియడంతో నగరంలో అభివృద్ధి పనుల్లో వేగం పెరిగిందన్నారు. ఇప్పటికే టెండర్లు పూర్తయిన పనులన్నింటినీ తక్షణమే ప్రారంభించేలా చర్యలు చేపట్టామన్నారు. కొత్త కొత్త కాలనీలు శరవేగం గా పెరుగుతుండగా ఆయా చోట్ల పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో స్మార్ట్‌సిటీ ప్రాజెక్టు కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విడుదల చేసి నిధులతో అనేక అభివృద్ధి పనులు చేపట్టి నగర రూపురేఖలు మార్చామన్నారు. నాలుగేళ్లలో రూ.499 కోట్లతో పనులు చేశామని, వీటిల్లో రూ. 152 కోట్లు సాధారణ నిధులు, రూ.347 కోట్లు సీఎం అస్యూరెన్స్ నిధులని వెల్లడించారు. శివారు ప్రాంతాలు, డివిజన్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటికీ ప్రతి రోజూ మంచినీటి సరఫరా అందించాలన్న లక్ష్యంతో రూ.133 కోట్లతో పనులు చేపట్టామన్నారు. ప్రస్తుతం డ్యాంలో నీటి మట్టం తక్కువగా ఉండడంతో రోజు తప్పించి రోజు నీటి సరఫరా చేస్తున్నామ ని, నీటి మట్టం పెరిగిన వెంటనే తిరిగి ప్రతి రోజూ నీటి సరఫరాచేస్తామని పేర్కొన్నారు. వానకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రత్యేక కార్యాచరణ చేపట్టనున్నట్లు తెలిపారు. వర్షకాలంలో ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొనేందుకు డీఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామన్నారు.నాలుగేళ్లలో రూ.499 కోట్లతో పనులు చేశామని, వీటిల్లో రూ. 152 కోట్లు సాధారణ నిధులు, రూ.347 కోట్లు సీఎం



అస్యూరెన్స్ నిధులని వెల్లడించారు. శివారు ప్రాంతాలు, డివిజన్ల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటికీ ప్రతి రోజూ మంచినీటి సరఫరా అందించాలన్న లక్ష్యంతో రూ. 133 కోట్లతో పనులు చేపట్టామన్నారు. ప్రస్తుతం డ్యాంలో నీటి మట్టం తక్కువగా ఉండడంతో రోజు తప్పించి రోజు నీటి సరఫరా చేస్తున్నామని, వర్షాలతో ఎక్కడైనా వరద నీరు నిలిస్తే వెంటనే తొలగింపునకు చర్యలు చేపడుతామన్నారు. నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ రిజర్వాయర్ పరిధిలో 24 గంటల పాటు మంచినీటి సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నగరంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను కూడా సత్వరమే పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ, డీఈ ఓంప్రకాశ్, డివిజన్ వాసులు పాల్గొన్నారు.


## ఆదాయ పన్నును లెక్కించడం ఎలా

# ఈ టెక్నిక్స్‌తో చాలా ఈజీగా నేర్చుకోవచ్చు..




ఆదాయ పన్నును లెక్కించడం చాలా మందికి పెద్ద సమస్య. అందుకే నిపుణుల సహాయం తీసుకుంటారు. ఆదాయం ఎక్కువగా ఉన్నవారు, వివిద మార్గాల ద్వారా ఆదాయం ఉన్నవారు సర్టిఫైడ్ నిపుణుల సహకారం తీసుకోవడం మంచిదే. కానీ, వేతన జీవులు, పెద్దగా ఇతర ఆదాయ మార్గాలు లేనివారు సొంతంగానే ఆదాయ పన్నును లెక్కించుకుని, ఐటీఆర్ ను ఫైల్ చేయవచ్చు. ఉద్యోగ, వ్యాపారాల ద్వారా వచ్చే ఆదాయంపై ఆదాయ పన్నును ప్రభుత్వం విధిస్తుంది. వేతన జీవులకు, వారి సంపాదనపై ఆదాయపు పన్నును ఎలా లెక్కించాలో అర్థం చేసుకోవడం చాలా అవసరం. ఇందులో పన్ను రేట్లను తెలుసుకోవడమే కాకుండా, మీకు అర్హత ఉన్న వివిధ మినహాయింపుల గురించి కూడా తెలుసుకోవడం మంచిది. ఇన్ కం టాక్స్ ను లెక్కించడంలో సహాయపడే టూల్స్ ఇంటర్నెట్ లో చాలా ఉన్నాయి. 1. మీ స్థూల ఆదాయాన్ని గుర్తించండి:మినహాయిం పులను పరిగణనలోకి తీసుకోవడానికి ముందు మొత్తం వార్షిక ఆదాయాన్ని గుర్తించాలి. ఉదాహరణకు, మీ జీతం నెలకు రూ. 83,333 అయితే, మీ వార్షిక స్థూల ఆదాయం రూ. 83,333 రూ. 10,00,000 అవుతుంది. 2. మినహాయింపులు, అలవెన్సులు: ఇంటి అద్దె అలవెన్స్ (హెచ్‌ఆర్‌ఏ) వంటి కొన్ని అలవెన్సులను మినహాయించవచ్చు.మీహెచ్‌ఆర్‌ఏ మినహాయిం పు ఏడాదికి రూ.1,20,000 అనుకుందాం. అప్పుడు, మీ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం రూ. 10,00,000-రూ. 1,20,000ా రూ. 8,80,000 అవుతుంది. 3.సెక్షన్ 80సీ కింద మినహాయింపులు: మీరు వివిధ సెక్షన్ల కింద మినహాయింపులను క్లెయిమ్ చేసుకోవచ్చు. ఒకవేళ మీరు పిపిఎఫ్ లోరూ .1,50,000 పెట్టుబడి పెడితే,మీ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయం రూ. 8,80,000 - రూ. 1,50,000ా రూ. 7,30,000 లకు తగ్గుతుంది. 4. స్లాబ్ ల వారీగా: పన్ను రేట్లు స్లాబ్ ల వారీగా ఉ ంటాయి. ఒకవేళ, మీ ఆదాయం 10% పన్ను రేటు పరిధిలోకి వస్తే.. మీరు మీ ఆదాయమైన రూ. 7,30,000 లలో 10 శాతమైన రూ. 73,000 లను పన్నుగా చెల్లించాల్సి ఉంటుంది. 5. సెస్ మరియు సర్ చార్జ్: వర్తించే వారికి, హెల్త్ సెస్, ఎడ్యుకేషన్ సెస్ సాధారణంగా 4% ఉంటుంది. అంటే, మీరు చెల్లించే పన్నుపై 4% సెస్ మొత్తం కలుస్తుంది. అంటే, మీరు చెల్లించే మొత్తం రూ. 73 వేలు అయితే, దానిపై 4% సెస్ రూ. 2,920 కలిపితే, మొత్తం పన్ను రూ. 75,920 అవుతుంది. 6. టిడిఎస్ (): మీ యజమాని ఇప్పటికే కొంత పన్నును మినహాయించినట్లయితే, ఆ మొత్తాన్ని పన్ను నుంచి తగ్గించవచ్చు. అంటే, ఒకవేళ మీ ఎంప్లాయర్ రూ. 15 వేలు మినహాయిస్తే, మీరు చెల్లించాల్సిన మొత్తం రూ. 75,920 - రూ. 15,000ా రూ. 60,920 లకు చేరుతుంది. 1.తెలివిగా ఇన్వెస్ట్ చేయండి: ఈఎల్ఎస్ఎస్, పీపీఎఫ్ లేదా జీవిత బీమా పాలసీల వంటి సెక్షన్ 80సీ పెట్టుబడులను ఉపయోగించండి. ఈ పెట్టుబడులు మీ పన్ను పరిధిలోకి వచ్చే ఆదాయాన్ని తగ్గించడమే కాకుండా భవిష్యత్తు కోసం కార్పస్ ఫండ్ ను ఏర్పాటు చేయడంలో సహాయపడతాయి. ఉ దాహరణకు, ఈఎల్ఎస్ఎస్ పన్ను ఆదా యొక్క ద్వంద్వ ప్రయోజనాలను అందిస్తుంది. ఈక్విటీ ఎక్స్ పోజర్ కారణంగా అధిక రాబడిని కూడా ఇస్తుంది. అదేవిధంగా, పీపీఎఫ్ గ్యారెంటీ రాబడితో పాటు పన్ను లేని వడ్డీతో సురక్షితమైన పెట్టుబడిగా నిలుస్తుంది.

# ఎస్బీఐ ఖాతాదారులకు గుడ్ న్యూస్..!



దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇం డియా తన కస్టమర్లకు గుడ్ న్యూస్ అందించింది. ఈ క్రమంలో రూ.2 కోట్ల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కస్టమర్లకు వడ్డీ రేట్లను ఎస్‌బీఐ పెంచింది. ఈ క్రమంలో ఫిక్స్‌డ్ డిపాజిట్లపె కొత్త వడ్డీ రేట్లను 0.25 నుంచి 0.75 శాతం వరకు పెంపు చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లు మే 15, 2024 నుంచి కస్టమర్లకు అమల్లోకి వస్తాయి. దీంతో మీరు5 శాతం వడ్డీని పొందుతున్నట్లయితే, ఇప్పుడు మీరు 5.75 శాతం పొందుతారు. తన కస్టమర్లకు కనీసం 7 రోజులకూడా అందిస్తోంది. ఇది వివిధ పదవీకాలాలకు విభిన్న వడ్డీ రేట్లు ఉంటాయి. సాధారణ వ్యక్తులతో పోలిస్తే సీనియర్ సిటిజన్‌లకు కూడా 0.50 శాతం వరకు అదనపు వడ్డీ లభిస్తుంది.

# శిరస్త్రాణ ధారణ.. ప్రాణాలకు రక్షణ

**ధర్మవరం,తెలంగాణ దిశ:** రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలు కావడంతో అనేక మంది మృత్యువాత పడుతున్నారు. శిరస్త్రాణం ధరిస్తే ప్రాణాపాయం తప్పుతుందని తెలిసినా ద్విచక్ర వాహనదారులు పట్టించుకోవడంలేదు. హెల్మెట్ ధరించడం పక్కాగా అమలు చేయాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయడంతో న్యాయమూర్తులు, న్యాయవాదులు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తున్నారు. అయినా ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ధర్మవరం పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు ద్విచక్ర వాహన ప్రమాద కేసులు 30 నమోదయ్యాయి. 21 మంది మృతి చెందారు. 24 మంది గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువ మంది 30 నుంచి 40 ఏళ్లలోపు వయసు వారే ఉన్నారు. మృతి చెందిన వారిలో ఏ ఒక్కరు కూడా శిరస్త్రాణం ధరించలేదని పోలీసులు పేర్కొంటున్నారు. ధర్మవరం నియోజకవర్గంలో 42వ జాతీయ రహదారి బత్తలపల్లి మండలం ఎర్రాయపల్లి నుంచి ముదిగుబ్బ మండలం మలకవేముల క్రాస్ వరకు 50.2 కిలోమీటర్లు విస్తరించి ఉంది. దీనిపై నిత్యం వందలాది అన్ని రకాల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. బత్తలపల్లి నుంచి ధర్మవరం, ధర్మవరం నుంచి పుట్టపర్తి వెళ్లే రహదారుల్లోనూ పెద్ద ఎత్తున వాహన సంచారం ఉంది. ఈ రెండు మార్గాల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. తలభాగంలో గాయపడిన వారు మృత్యువాత పడ్డారు. శిరస్త్రాణం ధరించి ఉంటే ప్రాణనష్టం ఉండేది కాదనే అభిప్రాయం పోలీసు అధికారులు చెబుతున్నారు. మచ్చుకు కొన్ని ఘటనలు.. చెన్నై



నుంచి ధర్మవరానికి ద్విచక్రవాహనంపై వస్తున్న బీటెక్ విద్యార్థి బత్తలపల్లి మండలం నల్లబోయినపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మూడు నెలల కిందట మృతి చెందాడు. శిరస్త్రాణం ధరించి ఉంటే ప్రాణాలు దక్కేవని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. ముదిగుబ్బ మండలం సంకేపల్లి క్రాస్ వద్ద ద్విచక్రవాహనంలో వెళుతున్న చికెన్ సెంటర్ నిర్వాహకుడిని కారు ఢీకొనడంతో తలకు బలమైన గాయాలు తగిలి మృతి చెందాడు. శిరస్త్రాణం ధరించి ఉంటే తలకు దెబ్బ తగలకుండా ఉండేదని పోలీసులు పేర్కొంటున్నారు. ధర్మవరం మండలం చిగిచెర్ల వద్ద మూడు నెలల క్రితం జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లోనూ యువకులు వేగంతో వెళ్లి వాహనాన్ని అదుపు చేయలేక ప్రమాదం బారిన పడి ఇద్దరు మృతి చెందారు.

# తుడా పాపం.. చెరువుకు శాపం

**తిరుపతి,తెలంగాణ దిశ:** వైకాపా పాలనలో జలవనరులు చెల్లా చెదురయ్యాయి. చెరువులను రక్షించాల్సిన అధికారులే భక్షించారు. తిరుచానూరు పెద్ద చెరువు శిల్పారామానికి వెళ్లే దారి పక్కనే ఉండటంతో నిబంధనలు తుంగలో తొక్కి ఆక్రమించారు. నాటి అధికారులు, నాయకులు చేసిన తప్పులకు చెరువు సమీపంలో నివాసం ఉంటున్న వేలాదిమంది ప్రజలు నిత్యం భయం గుప్పిట్లో జీవించాల్సిన దుస్థితి నెలకొంది. రాత్రుళ్లు ఎప్పుడు చెరువు నిండి ఇళ్లలోకి వరద వస్తుందోనన్న భయం స్థానికులను వెంటాడుతోంది. తిరుచానూరు పెద్ద చెరువు సర్వే నం. 234లో దాదాపు వంద ఎకరాలకు పైగా విస్తరించి ఉంది. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొంత ఆక్రమణకు గురికాగా మిగిలిన 90 ఎకరాల్లో నిత్యం నీటి నిల్వలు ఉండేవి. ఏడాది కిందట చెరువుపై వైకాపా నాయకుల దృష్టి మళ్లింది. ఎలాగైనా దక్కించుకోవాలని వైకాపా ముఖ్యనేత పక్కా ప్రణాళిక రూపొందించారు. అందుకు అనుగుణంగా ప్రైవేటు వ్యక్తులకు రిసార్ట్ పేరుతో దాదాపు పది ఎకరాలకు పైగా చెరువును తుడా సహకారంతో అప్పగించారు. తదనంతరం చెరువును తుడా సొంత నిధులతోనే పూడ్చివేయడం గమనార్హం. చెరువులో నీటినిల్వ శాతం తగ్గిపోవడంతో మోస్తారు వర్షాలకే పక్కనే ఉన్న జనవాసాల్లోకి వరదనీరు చేరుతోంది. చెరువు పూడ్చివేత సమయంలో స్థానికులు, తుడా అధికారులు పదేపదే విన్నవించినా కనీసం స్పందించిన పాపాన పోలేదు. చెరువును



పూడ్చేయడంతో పాటు చెరువులోకి వర్షం నీరు చేరే కాలువ మార్గాలను దారి మళ్లించారు. ఫలితంగా చిన్నపాటి వర్షం పడితేచాలు తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ యార్డు రహదారులు, నివాస గృహాలు, మహిళా ప్రాంగణం, శ్రీనివాసపురం, పద్మావతిపురం వెనుక భాగం, తిరుచానూరు పంచాయతీ పరిధిలోని వర్షవిశ్వనాథ నగర్ తదితర ప్రాంతాల్లోకి చెరువు నీరు మళ్లుతోంది. భారీ వర్షాలు పడితే చాలు ఆయా కాలనీలు రోజులతరబడి చెరువును తలపిస్తున్నారు. చెరువును ఎండబెట్టేందుకు తుడా అధికారులు వేసిన ప్లాన్ ప్రజల పాలిటశాపంగా మారింది. మరోవైపు చెరువు నిండితే చాలు గుర్తుతెలియని వ్యక్తులు తరచూ గండిగొట్టి నీరు నిల్వలేకుండా చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇటీవల ఇదే పరిస్థితి ఎదురైంది.

# కృష్ణమ్మపైనే ఆశలు..!



**అమరావతి,తెలంగాణ దిశ:** గతేడాది కూడా సాగర్ కాలువల కింద పంటలకు నీటి విడుదల లేకపోవడంతో మిర్చి, ప్రత్తి పంటలు కాపాడుకోవడానికి రైతులు అష్టకష్టాలు పడ్డారు. ప్రధానంగా మిర్చి పంట సాగుకు ఎకరాకు రూ.లక్షకు పైగా పెట్టుబడి పెడతారు. ప్రధాన వాణిజ్య పంట కావడంతో కాలువలకు నీటి విడుదలపై స్పష్టత వచ్చిన తర్వాతే సాగుకు సన్నద్ధం కానున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడి కృష్ణానదికి వరదలు వస్తే జలాశయాలకు నీరు చేరుతుంది. ఎగువన ఉన్న జలాశయాలు ఇంకా గరిష్ఠ నీటి మట్టానికి చేరుకోవడానికి సమయం పడుతుందని జలవనరులశాఖ ఇంజినీర్లు చెబుతున్నారు. ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు మొదలై ఇప్పుడిప్పుడే ప్రాజెక్టుల్లోకి వరద నీటి ప్రవాహాలు ప్రారంభమయ్యాయి. తుంగభద్ర, ఆల్మట్టి ప్రాజెక్టులకు వరద నీరు వస్తోంది. కొన్నాళ్ల పాటు వరద కొనసాగితే కృష్ణానదిపై రాష్ట్రంలో ఉన్న జలాశయాలకు నీరు చేరే వెసులుబాటు కలుగుతుంది. మనరాష్ట్రంలోని శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు అడుగంటాయి. ఈ ఏడాది ఇంకా ప్రాజెక్టుల్లోకి వరదనీరు రాలేదు. స్థానికంగా వర్షాలు పడుతున్నా సాగునీటిపై స్పష్టత వచ్చిన తర్వాతే సాగుచేయాలని కర్షకులు భావిస్తున్నారు. గోదావరి నదిలో వరదనీటి ప్రవాహం ఉండడంతో పట్టిసీమ ద్వారా నీటిని ఎత్తిపోసి ప్రకాశం బ్యారేజీకి తరలిస్తున్నారు. పట్టిసీమ నుంచి 6వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీకి చేరిన తర్వాత కృష్ణా డెల్టా అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేస్తారు. పట్టిసీమ ఉన్నందున కృష్ణా పశ్చిమ డెల్టాలో ప్రస్తుత వర్షాలకు రైతులు వరి విత్తనాలు ఎద పెడుతున్నారు. భూమిలో అవసరమైనంత తేమ ఉన్నందున వెదపద్ధతిలో సాగు ఊపందుకుంది. నాలుగు రోజులుగా కృష్ణాపశ్చిమ డెల్టా రైతులు వరి విత్తనాలు వేస్తున్నారు. అడపాదడపా పడుతున్న వర్షాలకు వరి పెరుగుతుంది. పట్టిసీమ నుంచి నీటి విడుదల మొదలైనందున అవసరమైనప్పుడు నీటి తడులు అందించడానికి వెసులుబాటు కలిగింది. సాగు నీటిపై భరోసా లభించడంతో డెల్టాలో రైతులు వరి సాగు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు పడితే పులిచింతలకు వరద వచ్చే అవకాశం ఉంది. పులిచింతలలోనూ కొంత నీరు నిల్వ ఉంటే మరింత భరోసాగా డెల్టా రైతులు ముందుకు సాగుతారు.

# ఈ పునాదులకు రెండున్నరేళ్లు

**పెనుమూరు,తెలంగాణ దిశ:** ఇందులో ఇద్దరు ఉపముఖ్యమంత్రులు, ఒక జిల్లా మంత్రి పాల్గొన్నారు. అయినప్పటికీ పనుల్లో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఇదీ పెనుమూరులో నిర్మించ తలపెట్టిన సామాజిక ఆరోగ్య కేంద్రం భవనం పరిస్థితి. భవన నిర్మాణానికి 2022 జనవరి 8న పునాదులు వేశారు. కాని ఇప్పటికీ కనీసం పునాదులు కూడా దాటలేదు. ఫలితం సిబ్బందికి కనీస సౌకర్యాలు లేక వరండాలోనే రోగులకు వైద్యసేవలు అందించాల్సిన దుస్థితి పెనుమూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మూడేళ్ల కిందట వైకాపా ప్రభుత్వ హయాంలో సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్పు చేశారు. ఇందులో 50 పడకలు నిర్మించేలా ప్రతిపాదనలు రూపొందించారు. ఇందుకు రూ. 13.05 కోట్లు మంజూరు చేశారు. పనులు దక్కించుకున్న గుత్తేదారు పనుల్లో వేగం చూపలేదు. ప్రస్తుతం ఆరోగ్య కేంద్రం స్థాయిని పెంచినా అందుకు తగ్గట్టు సౌకర్యాలు మాత్రం అందుబాటులో లేనేలేవు. ప్రస్తుతం ఉన్న ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు లేవు. ఇక్కడ ఐదుగురు వైద్యులు విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి రెండు గదులే ఉండటంతో ఒక్కో గదిలో ముగ్గురు చొప్పున కూర్చొని రోగులను పరీక్షిస్తున్నారు. దీంతో సేవలు అక్రమంగా నిర్వహించలేని పరిస్థితి. ఒక్కోసారి వైద్యులు వరండాలో కూర్చొని రోగులకు సేవలు అందిస్తున్నారు. వైద్యులే కాదు సిబ్బంది కూడా ఆసుపత్రి లోపల వరండాలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో సిబ్బంది అసౌకర్యానికి గురవుతున్నారు. రోగులు



కూడా ఆసుపత్రి లోపల ఉన్న వరండాలోనే సేవలు పొందుతున్నారు. భవననిర్మాణం కోసం తెప్పించిన పరికరాలు ఉండటంతో తుప్పు పడుతున్నాయి. పిల్లర్ల నిర్మాణానికి ఇనుప కమ్మీలు తెప్పించారు. ప్రస్తుతం అవి చాలావరకు తుప్పు పట్టి అధ్వానంగా మారాయి. కంకర కూడా పాడవుతోంది. ఇసుకలో పిచ్చిమొక్కలు మొలిచాయి. పిల్లర్లు వేసిన కమ్మీలు దుస్థితికి చేరుతున్నాయి. ప్రస్తుత ప్రజాప్రతినిధులు అయినా పనుల పూర్తికి కృషిచేయాలని ప్రజలు కోరుతున్నారు. పెనుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణానికి సంబంధించి బిల్లులు రాలేదు. అందుకే పనులు ఆగిపోయాయి. ప్రస్తుతం బిల్లుల పరిస్థితి ఏమిటన్నది ఇప్పటివరకు తెలియలేదు. పెండింగ్ బిల్లులు రాగానే పనులు ప్రారంభించి పూర్తిచేస్తాం.

# 80 కేసులు ఛేదించి,
# రూ.37.12 లక్షల చోరీ సొత్తు స్వాధీనం

ఎం.వి.పి.కాలనీ :: గత నెలలో జరిగిన చోరీలకు సంబంధించి మెరుగైన రికవరీ సాధించామని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. పోలీసు సమావేశమందిరంలో నిర్వహించిన రికవరీ మేళాలో జె.సి.పి. ఫకీరప్ప, డి.సి.పి.(క్రైమ్) వెంకటరత్నంతో కలిసి ఆయన మాట్లాడారు. గత నెలలో 99 దొంగతనం కేసులు నమోదు కాగా, రూ. 78.60 లక్షల సొత్తు చోరీకి గురైందన్నారు. ఆ సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. గత నెలలో 99 కేసులు నమోదు కాగా, వాటిలో 66 కేసులు ఛేదించామని, అలానే పాత కేసులు మరో 14 కలిపి మొత్తం 80 కేసులు ఛేదించి 57 మంది నిందితులు, 12 మంది చట్టంతో విభేదించిన బాలలు కలిపి మొత్తం 69 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరి నుంచి రూ. 37.12 లక్షల చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవటం జరిగిందన్నారు. ఒక దోపిడీ, 3 పగటి దొంగతనాలు, 17 రాత్రి ఇంటి దొంగతనాలు, ఆటో చోరీ, కారు చోరీ, 16 సాధారణ చోరీలు, 9 గొలుసుదొంగతనాలు, 24 మోటారు సైకిళ్లు దొంగతనాలు, 7 వైర్ల దొంగతనాలు, ఒక జేబు దొంగతనం కేసులు ఛేదించటం జరిగిందన్నారు. ఛేదించిన కేసుల్లో 381.93 గ్రాముల బంగారు ఆభరణాలు, 501.36



గ్రాముల వెండి వస్తువులు, రూ. 7.94 లక్షల నగదు, 24 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో, ఒక కారు, 12 ఫోన్లు, కాపర్‌వైర్లు 135 కిలోలు, అల్యూమినియం వైర్లు 20 కిలోల చొప్పున రూ. 37.12 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామన్నారు. దొంగతనాల నియంత్రణలో భాగంగా నగర పరిధిలో జూన్ నెలలో 338 సీసీ కెమెరాలను అమర్చటం జరిగిందని, 120 అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి, నగరవాసులను చైతన్యపరుస్తున్నామన్నారు.

# అరకొర వసతులు.. అవస్థల చదువులు




కొయ్యలగూడెం: బరకంపై కూర్చున్న వీరు కొయ్యలగూడెం మండలం పొంగుటూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఆరో తరగతి విద్యార్థులు. ఈ పాఠశాలకు నాడు-నేడు రెండో విడతలో రూ. 1.60 కోట్లతో 10 గదులు మంజూరు కాగా ఆ తరువాత వాటిని ఏడుకు కుదించారు. ప్రధాన నిర్మాణాలు పూర్తయినా ఇసుక, సిమెంటు సరఫరా సక్రమంగా లేక గదుల్లో చేయాల్సిన పనులు నిలిచిపోయాయి. అరకొర వసతుల మధ్య ఆ గదుల్లోనే టైల్స్ లేకుండా డెస్కులు వేసి బోధిస్తున్నారు. పక్కనే అసంపూర్తిగా ఉన్న ఆర్బీకే భవన శ్లాబు నిర్మాణం కింద ఆరో తరగతి నిర్వహిస్తున్నారు. శిథిల భవనంలో..మండవల్లి మండలంలో రూ. 32.58 కోట్లతో 22 పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టి రెండున్నరేళ్లయినా ఒక్కటీ పూర్తి కాలేదు. చింతపాడు జడ్పీ ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. వేరే దారి లేక శిథిల గదుల్లోనే విద్యార్థులు, ఉపాధ్యాయులు బిక్కుబిక్కుమంటూ నెట్టుకొస్తున్నారు. కొయ్యలగూడెం గ్రామీణ, ఉంగుటూరు, జంగారెడ్డిగూడెం, మండవల్లి, న్యూస్‌టుడే: నాడు-నేడు రెండో విడతలో జిల్లాలోని పాఠశాలల్లో చేపట్టిన నిర్మాణాలు ఒక్కటంటే ఒక్కటీ పూర్తి కాలేదు. మంజూరైన అదనపు తరగతి గదులను ఆ తర్వాత కుదించడం, ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఆ సంఖ్యను మరింత తగ్గించడం వంటి చర్యలతో క్షేత్రస్థాయిలో గందరగోళం నెలకొంది. తొలి విడత నిధులు ఖాతాల్లో పడిన చోట్ల పాఠశాలల కమిటీలు ఉత్సాహంగా పనులు మొదలుపెట్టినా, ఆ తర్వాత విధించిన షరతుల చట్రంలో ఇమడలేక కొట్టుమిట్టాడారు. ఉదాహరణకు కొయ్యలగూడెం మండలం కన్నాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ. 1.28 కోట్లతో తొలుత 11 గదులు మంజూరు కాగా ఆ తర్వాత వాటిని 8కి కుదించారు.
గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు నాలుగేసి గదుల కోసం శ్లాబు నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో నాలుగు గదులు పూర్తి చేశారు. పైన మరో నాలుగింటి పనులు చేపట్టనున్న తరుణంలో అక్కడితో ఆపేయమంటూ మౌఖిక ఆదేశాలు రావడంతో నిలిచిపోయాయి. ఇదే పరిస్థితి పలు పాఠశాలల్లో నెలకొంది. ఆయా పాఠశాలల ఖాతాల్లో సొమ్ములున్నా అనుమతులు లేకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదన్నది తల్లిదండ్రుల ఆవేదన. ఉంగుటూరు మండలం చేబ్రోలు ఉర్దూ పాఠశాలలో ఒకటి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులు 101 మంది ఉన్నారు.
ఆరుగురు ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. రెండు గదులు మాత్రమే ఉన్నాయి. ఒక గదిలో1,2,3,6, మరో గదిలో 7,8,వరండాలో 4,5 తరగతులు నిర్వహిస్తున్నారు. తెదేపా హయాంలో గాంధీనగర్‌లో రూ. 23.70 లక్షలతో మూడు గదుల భవనం నిర్మించినా వసతులు లేక విద్యార్థులను అక్కడికి తరలించలేదు. నాడు-నేడులో అదే భవనానికి 2022లో రూ. 31.92 లక్షలు కేటాయించగా రివాల్వింగ్ ఫండ్ రూ. 18.90 లక్షలతో పాటు అదనపు తరగతి గది కూడా మంజూరైంది. ప్రధాన నిర్మాణం పూర్తయినా నిధులు లేక మిగిలిన పనులు నిలిచిపోయాయి. దీంతో ఇరుకు గదుల్లోనే విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు.

# జాతీయ రహదారి అభివృద్ధికి రూ.1200 కోట్లు

భీమవరం కృష్ణా జిల్లా పామర్రు నుంచి పశ్చిమగోదావరి జిల్లా దిగమర్రు వరకు విస్తరించి ఉన్న 165వ నంబరు జాతీయ రహదారి అభివృద్ధి దిశగా కీలక ముందడుగు పడింది. ఈ మార్గం ఎక్కడ చూసినా ఇరుకు, గుంతలతో ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉండి, భీమవరం, శృంగవృక్షం ప్రాంతాల్లో పైవంతెనలు నిర్మించేందుకు నిధులు మంజూరై ఏళ్లైంది. ఉండిలో పనులు ప్రారంభించినా మధ్యలో నిలిచిపోయాయి. మరోపక్క వాహనాల రద్దీ పెరుగుతూ వస్తోంది. అయిదేళ్ల కిందట నిత్యం 18 వేల వాహనాలు తిరిగేవి. ప్రస్తుతం ఈ సంఖ్య 22 వేలకు చేరింది. పశ్చిమగోదావరి జిల్లాలో ఆకివీడు సమీపాన మొదలై భీమవరం, వీరవాసరం, పాలకొల్లు మీదుగా దిగమర్రు వరకు దాదాపు 40 కిలోమీటర్ల మేర రహదారి విస్తరించి ఉంది. ఉండి, భీమవరం, శృంగవృక్షం, వీరవాసరం, లంకలకోడేరు ప్రాంతాల్లో వెడల్పు బాగా తక్కువగా ఉంది. ప్రమాదకర మలుపులు ఉండటంతో ప్రయాణం గంటల తరబడి సాగుతూనే ఉంటుంది. తాజాగా ప్రభుత్వం ఈ రోడ్డును నాలుగు వరసలుగా అభివృద్ధి చేసేందుకు రూ. 1200 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో విస్తరణ, బైపాస్ రోడ్లు, పలుచోట్ల పైవంతెనలు నిర్మించనున్నారు. భీమవరం పరిధిలో 16 కిలోమీటర్ల మేర భూసేకరణ వేగవంతం చేయాలని కలెక్టర్ నాగరాణి ఇటీవల నిర్వహించిన సమావేశంలో అధికారులను ఆదేశించారు.

# కానరాని చేప నారు ఉత్పత్తి

ఉంగుటూరు మండలం బాదంపూడిలోని మత్స్య కేంద్రం చేప నారు ఉత్పత్తి కేంద్రంగా ఉమ్మడి రాష్ట్రంలో పేరుగాంచింది. దీన్ని 1961లో 14.06 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. విశాల ప్రాంగణం, ఉత్పత్తికి అనువైన చెరువులతో జాతీయ, ఆర్‌అండ్‌బీ రహదారులకు చేరువగా ఉంది. మత్స్య సహకార సంఘాలు, ఆక్వా రైతులకు మార్కెట్ ధర కన్నా తక్కువకు చేప పిల్లలను విక్రయిస్తుండటంతో వారి ఆర్థికాభివృద్ధికి దోహదప డుతోంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న కేంద్రం నిర్వహణ గాడి తప్పుతోంది. బాదంపూడి మత్స్య కేంద్రంలో ఏటా జూన్ నెలలో చేప నారు ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఈసారి జులై మొదటివారం వచ్చినా ప్రక్రియ ప్రారంభం కాలేదు. తొలుత చేప నారు ఉత్పత్తి లక్ష్యం 2 కో ట్లుగా ప్రభుత్వం నిర్దేశించింది. అంచలంచెలుగా ఉత్పత్తి లక్ష్యాన్ని పెంచు తూ వచ్చారు. ఈ సంవత్సర లక్ష్యం 20 కోట్లకు చేరింది. ఇక్కడ ఉత్పత్తి చేసిన చేప నారును స్థానిక మత్స్య కేంద్రానికి, తణుకు, నరసాపురం, కొవ్వలి, ఏలూరు, కృష్ణా జిల్లాలోని మోటూరు, పెనమలూరు ప్రభుత్వ చేపల పెంపకం కేంద్రాలకు సరఫరా చేస్తారు. స్థానిక మత్స్య కేంద్రంలో 2 కోట్ల చేప నారు నుంచి 25 లక్షల చేప పిల్లలను ఉత్పత్తి చేస్తారు. వీటిని గోదావరి నది, పోగొండ, జల్లేరు జలాశయాల్లో వదులుతారు. ఆడ, మగ చేపలను 2:3 నిష్పత్తిలో తీసుకుని ఓవాటైడ్ లేదా ఓవాప్రీమ్ ఇంజెక్షన్ చేసి బ్రీడింగ్ ఫూల్‌లో వేస్తారు. 12 గంటల్లో తల్లి చేపలు గుడ్లు పెడతాయి. మగ చేపలు మిల్ట్ (తెల్లని ద్రవపదార్థం) విడుదల చేస్తాయి. అనంతరం చేపలను బయటకు తీసేస్తారు. గుడ్లు, మిల్ట్ బాహ్య ఫలదీకరణ చెంది 72 గంటల తర్వాత ఈ గుడ్ల నుంచి చేప నారు ఉ



త్పత్తి అవుతుంది. దీన్ని 21 రోజుల పాటు సిమెంట్ తొట్టెల్లో పెంచుతారు. తవుడు, వేరుశనగ పిండి నీటిలో కలిపి ఆ మిశ్రమాన్ని ఆహారంగా వేస్తారు. 15 నుంచి 20 రోజుల్లో అంగుళం సైజు పిల్లలు(ఫ్రై)గా మారతాయి. వీటిని 60 రోజుల పాటు లోతు తక్కువగా ఉన్న చిన్న చిన్న చెరువుల్లోకి వదులుతారు. అ తయారవుతాయి. బాదంపూడి మత్స్య కేంద్రంలో ఒక సహాయ సంచాలకుడు (ఏడీ), ముగ్గురు ఎఫ్‌డీవోలు, ఇద్దరు ఫీల్డ్‌మెన్లు, ఆరుగురు ఫిషర్‌మెన్లు, ఇద్దరు వాచ్‌మెన్లు, ఒక అటెండర్ ఉండాలి. ప్రస్తుతం ఏడీ, ఇద్దరు ఎఫ్‌డీవోలు, ఇద్దరు ఫీల్డ్‌మెన్లు మాత్రమే ఉన్నారు. సిబ్బంది కొరతతో గత ఎనిమిదేళ్లుగా లక్ష్యాలను అధిగమించడం కష్టతరంగా మారింది. దీనిపై ఏడీ బి.నర్సయ్య మాట్లాడుతూ త్వరలోనే చేప నారు ఉత్పత్తి ప్రక్రియను ప్రారంభిస్తామన్నారు. సిబ్బంది కొరతను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# ఐదేళ్ల పాపాలు.. ఇపుడు శాపాలు..!

**అమరావతి,తెలంగాణ దిశ:** వైకాపా పాపాలు రాజధాని రహదారులకు శాపాలుగా మారాయి. అమరావతిలో తెదేపా హయాంలో రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన రోడ్ల నిర్వహణ, పర్యవేక్షణ లేక ధ్వంసమైపోతున్నాయి. రహదారులను పూర్తిగా విస్మరించడంతో కొన్నిచోట్ల రోడ్లు కోతకు గురై పాడైపోయాయి. ఉద్దండరాయునిపాలెం నుంచి నీరుకొండ మీదుగా నిడమర్రు వరకు నిర్మించిన ఎన్-9 రహదారి అసంపూర్తిగా నిలిచిపోయింది. రహదారి పక్కన ఉన్న కాలువల్లోకి నీరు చేరి క్రమేణా కోతకు గురై విరిగి పడిపోతున్నా పట్టించుకోలేదు. వారుతున్నా అటువైపు చూసిన పాపాన పోలేదు. రాష్ట్ర సచివాల యానికి వెనుక వైపుగా వెళ్లే ఈ రహదారి నుంచి ఎస్‌ఆర్‌ఎం, వీఐటీ యూనివర్సిటీలకు నిత్యం వేల సంఖ్యలో విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నారు. అటుగా ప్రయాణించేవారు ఇబ్బందు



లకు గురవుతున్నారు. రాయపూడి నుంచి హైకోర్టుకు వెళ్లే మార్గంలో రోడ్డుబీటలు వారి భారీగానెర్రలిచ్చాయి. కార్ల నుంచి ద్విచక్ర వాహనదారులు ఈ బీటల్లో ఇరుక్కుపోయి నిత్యం ఇబ్బం రులు నిర్మించాలని స్థానికులు, విట్, ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీల విద్యార్థులు కోరుతున్నారు.

# ఉచితం సరే.. ఇసుక లభ్యత ఎక్కడ?



**చిత్తూరు,తెలంగాణ దిశ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానంతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఉపశమనం లభించింది. ఎండ్లబండ్లకు ఉచితంతోపాటు ఎవరైనా రీచ్ వద్దకు వెళ్లి కూలీలతో తవ్వించుకుని లోడ్ చేయించాలనుకుంటే గుత్తేదారుకు టన్నుకు రూ.100లోపు చెల్లిస్తే చాలని స్పష్టం చేసింది. ప్రభుత్వం ప్రజలపై భారం పడకుండా నిర్ణయం తీసుకున్నా జిల్లాలో సరిపడా నిల్వలు లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. 2020- 2022 మధ్య నివర్, మాండౌస్ తుపాన్ల ప్రభావంతో జిల్లాలో అధిక వర్షాలు కురిశాయి. బహుదా, గార్గేయ, నీవా, కుశస్థలి, కౌండిన్య నదులకు వరద పోటెత్తింది. ఫలితంగా ఇసుక భారీగా మేటలు వేసింది. ఇది ప్రజల కన్నా వైకాపా నేతలకు వరంలా మారింది. ఆయా నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు, ద్వితీయశ్రేణి నాయకులు టిప్పర్లలో రోజూ బెంగళూరు, చెన్నైకు పంపారు. ఒక ట్రిప్పు అక్కడకు వెళ్లిందంటే రూ.లక్ష జేబులో చేరేది. వైకాపాలో 'పెద్దాయన'గా ముద్రపడ్డ నేత అయితే పలమనేరు, పుంగనూరు, చిత్తూరు, గంగాధర నెల్లూరులోని రేవుల నుంచే బెంగళూరుకు ఇసుక తరలించారు. ఇలా ఒక్కరోజే ఆయన రూ.50-60 లక్షలు సంపాదించారు. తన నియోజకవర్గంలోని వైకాపా శ్రేణులు ఎవరైనా ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా తరలించినా భారీ జరిమానా వేయించిన ఘనత ఆయనకే దక్కింది. ఈ దోపిడీ మూలంగా ఇప్పుడు వాగులు, వంకల్లో పెద్దగా ఇసుక లేకుండాపోయింది. జగన్ హయాంలో టన్నుకు రూ.475 వసూలు చేయగా కూటమి ప్రభుత్వం నదులు,వాగులు, వంకల నుంచి ఎడ్లబండ్లలో రూపాయి చెల్లించకుండానే తీసుకెళ్లవచ్చని ప్రకటించింది. నిల్వ కేంద్రాల్లో (స్టాక్ పాయింట్లు) మాత్రం సీనరేజ్, తవ్వకాలు, రవాణా ఖర్చు తదితర వాటికి నామమాత్రంగా రుసుము వసూలు చేస్తోంది. జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ) మార్గదర్శకాల ప్రకారం రుతు పవనాల సీజన్ ముగిసే వరకు నదుల్లో తవ్వకాలు చేయకూడదు. దీంతో జిల్లాలో ఏర్పాటు చేసిన మూడు నిల్వ కేంద్రాల నుంచే నిర్మాణదారులకు ఇసుక సరఫరా చేస్తున్నారు. ఇందులో గంగవరం మండలంలో బైరెడ్డిపల్లె కూడలిలో ప్రారంభంలోనే నిల్వలు అయిపోయాయి. మిగతా రెండింటిలో 70 వేల టన్నులు అందుబాటులో ఉంది.

# పారిశుద్ధ్య కార్మికులతో పొదుపు సంఘాలు



తెనాలి: పొన్నూరులోని 10వ వార్డు ఎస్టీ కాలనీకి చెందిన పగడాల వెంకాయమ్మ పదేళ్లుగా పారిశుద్ధ్య కార్మికురాలిగా పని చేస్తోంది. అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె భర్త నాగబాబుకు వైద్యం కోసం వడ్డీ వ్యాపారి నుంచి రూ. 10 వడ్డీకి రూ. 15 వేల అప్పు చేసింది. ప్రతి నెలా జీతం రాగానే వడ్డీ చెల్లిస్తోంది.. అసలు అలానే ఉండిపోతోంది. తెనాలిలోని 4వ వార్డు ఎస్డీ కాలనీకి చెందిన పి.నాగమ్మ పదిహేనేళ్లుగా పారిశుద్ధ్య కార్మికురాలిగా పని చేస్తోంది. కుటుంబ అవసరాలకు జీతం సరిపోక నూటికి రూ. 10 వడ్డీకి రూ. 10 వేలు రుణం తెచ్చింది. ఇబ్బందుల వల్ల రెండు నెలలుగా వడ్డీ కూడా చెల్లించలేకపోతున్నానని చెప్పింది. గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్లు, తెనాలి, పొన్నూరు పురపాలక సంఘాల్లో పారిశుద్ధ్య నిర్వహణలో కార్మికుల పాత్ర చాలా కీలకం. వీరికి నెలకొచ్చే వేతనం రూ. 21 వేలు. పెరిగిన ధరలు, ఇళ్ల అద్దెలు, ఇతర ఖర్చులకు జీతం సరిపోవడం లేదని కార్మికులు చెబుతున్నారు. ఏ అవసరం వచ్చినా వడ్డీ వ్యాపారుల దగ్గరకు పరిగెత్తాల్సిందే. పారిశుద్ధ్య కార్మికుల వెతలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడి దృష్టికి వెళ్లాయి. ఆయన ఆదేశాల మేరకు వీరితో మెప్మా విభాగంలో పొదుపు సంఘాలుగా ఏర్పాటు చేయాలని ఇటీవల ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రస్తుతం ఈ ప్రక్రియలో మెప్మా అధికారులు నిమగ్నమయ్యారు. ఈ సంఘాల ద్వారా వారు బ్యాంకులో పొదుపు చేసేలా చూసి.. రుణాలిప్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. తద్వారా ప్రైవేటు వడ్డీ వ్యాపారుల నుంచి వారిని కాపాడాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. పొదుపు సంఘ సభ్యులతో సమావేశాలు నిర్వహించి, త్వరలోనే వారికి బ్యాంకుల ద్వారా రుణ సౌకర్యం కల్పిస్తామని సిటీ మిషన్ మేనేజర్ టి.హనుమాన్ నాయక్ 'న్యూస్‌టుడే'కు చెప్పారు. ఈ చర్య ద్వారా 3,290 మందికి ప్రయోజనం కలుగుతుంది.

# నిధులు నిండుగా.. పల్లె పండుగ



**చిత్తూరు,తెలంగాణ దిశ:** కూటమి ప్రభుత్వం గ్రామాభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. మౌలిక వసతుల కల్పనకు ఉపాధిహామీ నిధులను పెద్దఎత్తున వెచ్చిస్తోంది. గ్రామ సభల్లో అవసరమున్న పనులు గుర్తించి వాటికి యుద్ధప్రాతిపదికన ఆమోద ముద్ర వేసింది.. ఎంపీ, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో ఇదివరకు నిర్మించిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, కొత్తగా చేపట్టనున్న పనులకు శంఖుస్థాపనలు పండుగ వాతావరణంలో చేయించింది. నెలాఖరుకు చాలావరకు పనులు పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించిం ది. దీంతో గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి వేగం పుంజుకుంది. 2017లో గ్రామాల్లో విరివిగా సీసీరోడ్ల నిర్మాణం చేపట్టిన తెదేపా ప్రభుత్వం, ఇప్పుడు మళ్లీ గ్రామాభివృద్ధికి శ్రీకారం చుట్టింది.. ఇప్పుడు పల్లె పండుగ ద్వారా జిల్లాలో గ్రామ పంచాయతీల్లో మొత్తం 2,042 పనులకు గాను రూ.88.97 కోట్లు కేటాయించారు. ఇందులో 1,359 సిమెంటు రహదారులకు 1,57,269 మీటర్ల పొడవుతో రూ.70.98 కోట్లు కేటాయించారు. 3,450 మీటర్ల పొడవుతో ఐదు బీటీ రోడ్లకు రూ.1.53 కోట్లు కేటాయించారు. 649 పశువుల షెడ్ల (గోకులాలు)కు రూ.14.38 కోట్లు కేటాయించారు. వీటితోపాటు డ్రెయిన్లు, పాఠశాల ప్రహరీలు, ఫారంపాండ్ల నిర్మాణాన్ని చేపట్టారు. పనులు రూ.88.97 కోట్ల అంచనాతో మంజూరు చేశాం. ఇందులో సీసీ రోడ్లే అధికం. పూర్తిచేసేలా పర్యవేక్షిస్తున్నాం. గ్రామాలను అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని వందశాతం పూర్తి చేస్తాం.

# నిరుపయోగంగా దేవస్థానాల భూములు



పాలకోడేరు: దేవునిపై భక్తితో పూర్వం దాతలు సమర్పించిన భూముల్లో కొన్ని అధికారుల ఉదాసీనతతో ఆక్రమణలకు గురికాగా.. మరికొన్ని నిరుపయోగంగా మారుతున్నాయి. పాలకోడేరు మండలం మోగల్లులో గ్రూపు ఆలయాలకు 32.68 ఎకరాల భూములు ఉన్నాయి. గతంలో వీటి ద్వారా ఏటా రూ.6 లక్షల ఆదాయం వచ్చేది. ప్రస్తుతం వీటిలో 20 ఎకరాలు పదేళ్లుగా సాగుకు నోచుకోకపోవడంతో ఆదాయానికి భారీగా గండి పడుతోంది. విస్సాకోడేరులోనూ వివిధ ఆలయాలకు చెందిన సుమారు 15 ఎకరాల భూములు నిరుపయోగంగా మారాయి. మోగల్లు ఉన్నత పాఠశాల సమీపాన సర్వే సంఖ్యలు 687/1, 687/4, 688/1లలో మూడు ఆలయాలకు చెందిన 5.81 ఎకరాల భూములు మురికి కూపాల్లా మారిపోయాయి. సమీప ఆక్వా చెరువుల నుంచి వదులుతున్న మురగంతా ఈ భూముల్లోకి చేరడంతో ప్రస్తుతం అయిదు అడుగుల మేర నీరు నిలిచింది. ప్రధాన రహదారి సమీపాన ఉన్న మరో ఏడు ఎకరాలదీ ఇదే పరిస్థితి. ఈ గ్రామంలో ఎకరానికి ఏడాది కౌలు రూ.28 వేల వరకు ఉంది. ఈ లెక్కన 20 ఎకరాలకు ఏటా సుమారు రూ.5.6 లక్షల ఆదాయం నష్టపోవాల్సి వస్తోంది. గత పదేళ్లుగా ఈ భూములు నిరుపయోగంగా మారడంతో సంబంధిత ఆలయాలు సుమారు రూ.50 లక్షల మేర ఆదాయం కోల్పోయాయి. : విస్సాకోడేరు పరిధిలోని లంకలో మోటూరు శివాలయానికి చెందిన 4 ఎకరాలు సమీప రొయ్యల చెరువుల్లో ఉప్పునీటి ప్రభావంతో చౌడుబారి పంటలు పండటం లేదు. మంచాల దిబ్బ, పత్ర ప్రాంతాల్లోనూ పంట కాలువల దుస్థితి కారణంగా సుమారు 10 ఎకరాల్లో పంటలు పండటం లేదు. ఆయా ప్రాంతాల్లో భూములను పరిశీలించి సాగులోకి తీసుకొచ్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ఈవీ సుబ్బారావు తెలిపారు. పాలకోడేరు మండలం మోగల్లుగ్రామంలో దేవస్థానం భూములివి. చుట్టుపక్కల ఆక్వా చెరువులు తవ్వడంతో వాటిలో మురుగంతా ఈ భూముల్లో నిలిచి వరిసాగు చేసే పరిస్థితి లేదు. నిండా రెల్లు గడ్డి, కిక్కిస పెరిగిపోవడంతో చిత్తడిలా మారిపోయాయి. కౌలుకు తీసుకొనేందుకు రైతులెవరూ ముందుకు రాకపోవడంతో పదేళ్లుగా నిరుపయోగంగా వదిలేశారు.

# పత్తి కొనుగోలుకు సన్నద్ధం



నరసరావుపేట,**తెలంగాణ దిశ:**: పత్తి కొనుగోళ్లకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిద్ధమైంది. పల్నాడు జిల్లా పరిధిలో ఏడు చోట్ల కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు అనుమతులు వచ్చాయి. పత్తి జిన్నింగ్ పరిశ్రమల్లో, మిల్లులో కొనుగోలు కేంద్రాలు తెరవనున్నారు. జిల్లాలో 65,826 వేల హెక్టార్లలో పత్తి సాగైంది. గతం కంటే పత్తి సాగు తగ్గింది. ప్రస్తుతం పత్తి కొనుగో ళ్లకు సీసీఐ ఆసక్తి చూపడంతో ధరల పెరుగుదలపై రైతుల్లో ఆశలు చిగురించాయి. 2024-25 సంవత్సరానికి పత్తి మద్దతు ధరను సీసీఐ ప్రకటించింది. పొడుగు పింజ రకానికి క్వింటా రూ.7,521, పొట్టి పిం జకు రూ.7,121గా నిర్ణయించింది. గత ఏడాది మొదటి రకానికి రూ.7,020, రెండో రకానికి రూ.6,620 ప్రకటించారు. ఈ ఏడాది క్వింటాపై రూ.501 పెంచింది. జిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇం డియా ఆధ్వర్యంలో ఏడు చోట్ల పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. చిలకలూరిపేట మార్కెట్ యార్డు పరిధిలో శ్రీవెంకట కృష్ణా ఎంటర్ ప్రైజెస్, శ్రీఉమామహేశ్వర కాటన్, పిడుగురాళ్ల పరిధిలోని లక్ష్మీగణపతి కాటన్‌మిల్, అమరలింగేశ్వర ఎంటర్ ప్రైజెస్, సత్తెనపల్లి పరిధిలో విజయచైతన్య ఎంటర్ ప్రైజెస్ ప్రైవేటు లిమిటెడ్, లక్ష్మీకాటన్ ట్రేడింగ్ కంపెనీ, మాచర్ల పరిధిలోని లక్ష్మీనరసింహ జిన్నింగ్ మిల్‌లో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో పత్తి ధరలు నేలచూపు చూస్తున్నాయి. రైతులకు పత్తి చేతికందిన తొలినా ళ్లలో క్వింటా రూ.7,500 నుంచి రూ.8వేల వరకు పలికింది. ఈ నేపథ్యంలో మంచి ధరలు ఉంటాయని అందరూ భావించారు. కొన్నిరోజులకేధరలు తగ్గుముఖం పట్టాయి.ప్రైవేటు వ్యాపారులు నాణ్య తనుబట్టి క్వింటాలుకు రూ.5,500 నుంచి రూ.6,500 వరకు ఇస్తున్నా రు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నాణ్యత లేని పత్తి వస్తుందని వ్యాపారులు ధరలో కోత విధిస్తున్నారని కర్షకులు తెలిపారు. పెట్టుబడు లకు అప్పులు తెచ్చిన రైతులు, మరోవైపు వరి,మిరప పంటల కు పెట్టుబడులు పెట్టాల్సిన వారుపత్తి దిగుబడులను అయిన కాడికి అమ్ముకోవాల్సివస్తోంది. ఇదే అదునుగా భావించిన వ్యాపారులు ధరలు బాగా తగ్గించికొనుగోలు చేస్తున్నారు. క్వింటాకు రూ. 7వేలైనా వస్తుందని రైతు లు ఆశించినా పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. తాజాగా సీసీఐ కేంద్రాల ద్వారా పత్తి కొనుగోలు చేయాలని నిర్ణయించటంతో మంచి ధరలులభించే అవకాశాలున్నాయని పలువురు పేర్కొంటున్నారు. రైతులుతమ సమీపంలోని సచివాలయం,రైతుసేవా కేంద్రాల్లో ముందస్తుగా పేర్లునమోదు చేసుకోవాలి. తర్వాత కొనుగోలు తేదీ, ఏ కేంద్రానికి వెళ్లాలో వివరాలు సమాచారం అందుతుంది. రైతులు ఆరోజుపత్తిని తీసుకెళ్లాల్సి ఉంటుంది. గతంలో పత్తి రైతులంతా కేంద్రాల వద్ద బారులు దీరే పరిస్థితి. గంటలు, రోజుల తరబడి నిరీక్షించాల్సి వచ్చేది. వాహనాల అద్దె, నిర్వహణ ఖర్చులను భరించాల్సి వచ్చేది. చేపట్టింది. రైతులు మధ్యవర్తులకు కాకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద మధ్యవర్తులు వస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని జేసీ సూరజ్ గనోరే హెచ్చరించారు.

# కుళ్లుతున్న ఉల్లి.. కూలుతున్న ఆశలు!



కర్నూలు రోజువారీ వ్యాపారాలు జరగకపోవడంతో తరుగు పేరుతో 5- 10 క్వింటాళ్ల సరకు పారబోయాల్సి వస్తోంది. ఉమ్మడి కర్నూలు, తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లా నుంచి నిత్యం వేలాది క్వింటాళ్ల ఉల్లి కర్నూలు విపణికి వస్తోంది. ఉల్లికి కుళ్లిపోయే గుణం ఎక్కువ.. ఎప్పటికప్పుడు గ్రేడింగ్ (మంచి గడ్డలు వేరు చేయడం) చేయాలి.. అలా చేస్తే వ్యాపారులు కొనుగోలు చేస్తారు.. గ్రేడింగ్ చేయించుకోవడానికి అ'ధనం'గా ఖర్చు చేయాల్సి వస్తోంది.. సరకు అమ్ముకోవడానికి మార్కెట్‌కు వచ్చిన ఏ ఒక్క రైతును కదిలించినా కష్టాలు కళ్లవెంట పొరలు పొరలుగా రాలుతున్నాయి.. కర్నూలు వ్యవసాయ విపణిలో ఉల్లి నిల్వలు గుట్టలుగా పేరుకుపోయాయి. వ్యాపారులు కొనుగోలు చేసిన సరకు మార్కెట్ నుంచి బయటకు తరలించడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. కర్నూలు నుంచి కోల్‌కతా, తమిళనాడు, కేరళ, కటక్, గుజరాత్ తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు. లారీలు దొరక్కపోవడంతో లోడింగ్‌లో జాప్యం జరుగుతోందని వ్యాపారులు పేర్కొంటున్నారు. దీంతో వివిధ షెడ్లలో కలిపి సుమారు నాలుగు వేల టన్నుల మేర పేరుకుపోయినట్లు తెలుస్తోంది. మంత్రి, అధికారులు ఆదేశించినా దిగుబడులు బయటకు వెళ్లడం లేదు. ఆదివారం సెలవు కావడంతో మార్కెట్ కమిటీ అధికారులు పత్తా లేకుండా పోయారు. మార్కెట్‌లో దళారులు రాజ్యమేలుతున్నారు. రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి.. మార్కెట్‌లోనే గ్రేడింగ్ చేసుకొని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. మార్కెట్‌లోకి దళారులు అనుమతి లేని వ్యాపారులను రానీయకుండా అడ్డుకట్ట వేయాల్సి ఉండగా అధికారులు పట్టించుకోవడం లేదు. రైతులకు నష్టం జరుగుతున్నా.. మార్కెట్ ఆదాయానికి గండిపడుతున్నా.. అధికారులు నోరు మెదపడం లేదు. మార్కెట్‌కు ఆదాయం రాకున్నా పర్వాలేదు. దళారులు, వ్యాపారులకు మేలు జరిగితే చాలన్నట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. మార్కెట్‌కు ఆదివారం సెలవు.. పంట ఉత్పత్తుల క్రయవిక్రయాలు జరగవు. కానీ అనధికారిక వ్యాపారాలు జోరుగా సాగాయి. ఆర్ఆర్ ఆగ్రోటెక్ కమీషన్ ఏజెంట్ దుకాణానికి వెల్దుర్తి మండలానికి చెందిన రాము గురువారం ఉల్లిని తెచ్చారు. శుక్రవారం కొనుగోళ్లు నిలిచిపోయాయి. క్రయవిక్రయాలు జరిగినా సదరు రైతు ఉల్లిని వ్యాపారులు కొనుగోలు చేయలేదు. ఆదివారం సదరు రైతు గ్రేడింగ్ చేయించగా 8 క్వింటాళ్ల ఉల్లి పారబోశారు. ఆర్ఆర్ ఆగ్రోటెక్ కమీషన్ ఏజెంట్ ఓ వ్యాపారితో మాట్లాడి క్వింటా రూ.1,520 ధర నిర్ణయించారు. ఆదివారం జంబో షెడ్డులో యథేచ్ఛగా అనధికారిక వ్యాపారం జరిగింది. అయినా మార్కెటింగ్ శాఖ అధికారులు పత్తా లేరు. కూరగాయల మార్కెట్‌లోని ఉల్లి షెడ్లలో చెన్నారెడ్డి అనే వ్యాపారి ఓ రైతు నుంచి అనధికారికంగా ధర నిర్ణయించి కొనుగోలు చేశారు.

# రాజధానిలో వాతావరణ కేంద్రానికి వీడిన గ్రహణం




**అమరావతి,తెలంగాణ దిశ:**రాష్ట్ర రాజధానిగా అమరావతి ప్రాంతాన్ని నిర్ణయించిన తర్వాత ఇక్కడ 24 కేంద్ర ప్రభుత్వ సంస్థలు, 18 కేంద్ర ప్రభుత్వరంగ సంస్థల ఏర్పాటుకు నాటి తెదేపా ప్రభుత్వం భూములు కేటాయించింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలకు ఎకరం రూ. 4 కోట్ల చొప్పున, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో కొన్నింటికి ఉచితంగా, మరికొన్నింటికి తక్కువ ధరకు భూమిలిచ్చింది. వీటిలో అమరావతి వాతావరణ కేంద్రం కూడా ఉంది.దీనికి 2019లో తుళ్లూరు సమీపంలో ఎకరం కేటాయించింది. ఇందుకోసం అప్పటి ధర ప్రకారం రూ. కోటి చెల్లించారు. ఆ తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వం మారడం.. జగన్ మూడు రాజధానుల ప్రకటనతో అయోమయం ఏర్పడటంతోపాటు కేంద్ర ప్రభుత్వ సంస్థల ఏర్పాటుకు సహకరించలేదు. రహదారులు, ఇతర మౌలిక వసతులు కల్పించలేదు. వాతావరణ కేంద్రానికి కేటాయించిన భూమిని రిజిస్ట్రేషన్ చేయాలని సంబంధిత వర్గాలు కోరినా నాటి సర్కారు స్పందించలేదు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రాంగణంలో తాత్కాలిక వసతిలో వాతావరణ కేంద్రం కార్యకలాపాలు ప్రారంభించింది. రాష్ట్రంలో వాతావరణ సమాచారాన్ని ఇక్కడి నుంచే ప్రభుత్వానికి, మీడియాకు అందజేస్తున్నారు. ప్రసుత్తం ఇక్కడ 20 మందికిపైగా పని చేస్తున్నారు. పూర్తిస్థాయి కేంద్రం ఏర్పాటైతే క్లైమటాలజీ వంటి విభాగాలుంటాయి. ప్రస్తుతం ఉన్న పరికరాలకు అదనంగా అత్యాధునిక రాడార్లు వస్తాయి. తద్వారా ఆకస్మిక వరదల వంటి వాటిని ముందుగా గుర్తించవచ్చు. ఇటీవలి కురిసిన భారీ వర్షాలకు కృష్ణా పరివాహక ప్రాంతంలో వరదలు వచ్చాయి. ఇలాంటి పరిస్థితుల్లో ముందస్తుగానే కచ్చితమైన సమాచారం ఇచ్చేందుకు వీలుండేది. జగన్ సర్కారు మోకాలడ్డుకుండా ఉంటే వాతావరణ కేంద్రం విలువైన సేవలందించేందుకు అవకాశం ఉండేది.అమరావతిలో వాతావరణ కేంద్రానికి పట్టిన గ్రహణం వీడుతోంది. రాష్ట్రంలో వాతావరణ సమాచారాన్ని ఇక్కడి నుంచే ప్రభుత్వానికి, మీడియాకు అందజేస్తున్నారు. ప్రసుత్తం ఇక్కడ 20 మందికిపైగా పని చేస్తున్నారు. పూర్తిస్థాయి కేంద్రం ఏర్పాటైతే క్లైమటాలజీ వంటి విభాగాలుంటాయి. ప్రస్తుతం ఉన్న పరికరాలకు అదనంగా అత్యాధునిక రాడార్లు వస్తాయి. తద్వారా ఆకస్మిక వరదల వంటి వాటిని ముందుగా గుర్తించవచ్చు. ఇటీవలి కురిసిన భారీ వర్షాలకు కృష్ణా పరివాహక ప్రాంతంలో వరదలు వచ్చాయి. గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన ఈ కేంద్ర నిర్మాణానికి కూటమి ప్రభుత్వం వచ్చాక అడుగులు పడుతున్నాయి. జంగిల్ క్లియరెన్స్ పనులు జరుగుతున్నాయని, త్వరలో రిజిస్ట్రేషన్ చేస్తామని ఇటీవల సీఆర్‌డీఏ కమిషనర్ వాతావరణ కేంద్ర అధికారులతో చెప్పారు. ఈ ప్రక్రియ పూర్తయితే కేంద్రం నిధులు కేటాయిస్తుంది. వైకాపా ప్రభుత్వం మూడు రాజధానులంటూ రైతులను రోడ్డు మీదకు తెచ్చిన వేళ అప్పట్లో ఐకాస నేతలు దిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలిసినప్పుడు అమరావతిలో కేంద్ర ప్రభుత్వ సంస్థల నిర్మాణం ప్రారంభించాలని కోరారు. స్పందించిన వాతావరణశాఖ అధికారులు.. అమరావతిలో భూమి రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తే పనులు ప్రారంభిస్తామని లేఖ రాశారు. అమరావతిలోని ఆ శాఖ అధికారులు... సీఆర్‌డీఏ అధికారులను మూడుసార్లు కలిసి తమ భూమి ఎక్కడుందో చూపించాలని కోరగా.. చివరకు సీఆర్‌డీఏ ఒక అధికారిని పంపింది. ఆ స్థలంలో పిచ్చి మొక్కలు పెరిగిపోయాయని, గుర్తించలేమని చెప్పి ఆయన వెళ్లిపోయారు. దీంతో నిర్మాణ ప్రక్రియ ముందుకు కదల్లేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఆర్‌డీఏ అధికారులతో వాతావరణశాఖ అధికారులు మాట్లాడగా సానుకూల స్పందన వచ్చింది. త్వరలోనే స్థల రిజిస్ట్రేషన్ చేస్తామన్న హామీతో ఈ కేంద్రం ఏర్పాటుకున్న అడ్డంకులు తొలగిపోయాయి.

# ఘోరంగా దర్శనమిస్తున్నా పుష్కర రేవులు



**మార్టేరు,తెలంగాణ దిశ:** ఉమ్మడి పశ్చిమ గోదావరి పర్యాట కులు, భక్తులతో సందడిగా మారుతుంది. వేకువజామునే నదులు, కాలువల్లో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి స్వామి వారిని దర్శించుకోవడంతోపాటు ఆధ్యాత్మిక భావనలో గడుపుతారు. అందుకే ఈ నెల రోజులూ శైవక్షేత్రాలన్నీ కిటకిటలాడుతూ శివనామస్మరణతో మార్మోగుతాయి. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలోని ప్రముఖ క్షేత్రాలు, రేవుల్లో పరిస్థితిపైపరిశీలన చేసింది. ఆచంట శ్రీరామేశ్వరస్వామి దేవస్థానం స్నానాల రేవులో నీరు పసర్లమయంగా మారాయి. గతంలో విశాలంగా ఉన్న రామగుండాన్ని అధిక విస్తీర్ణంలో తాగునీటి చెరువుగా అభివృద్ధి చేశారు. ఉన్న కొద్దిపాటి రేవులోనే భక్తులు స్నానమాచరిస్తున్నారు. దేవస్థానానికి వచ్చే ప్రధాన మార్గంలో ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. దర్శనానికి వచ్చే భక్తుల వాహనాల నిలిపేందుకు ప్రత్యేక స్థలం లేదు. పెనుగొండ గ్రామీణ, పెనుగొండ మండలం సిద్ధాంతంలోని మూడు పుష్కర రేవులు ఘోరంగా దర్శనమిస్తున్నాయి. గోదావరిలో నిమజ్జనం చేసిన వినాయక విగ్రహాలు, ఇతర వ్యర్థాలతో ఈ రేవుల వద్ద నదిలోకి దిగే అవకాశం లేకుండా పోయింది. ప్రస్తుతం ఉన్న దుస్తులు మార్చుకునే గది పాడయ్యింది. మరుగుదొడ్ల వైపు వెళ్లాలంటే భయపడే పరిస్థితి. ప్రస్తుతం రేవుల్లో ఎటువంటి రక్షణ చర్యలు లేవు. పాలకొలు క్షీరారామలింగేశ్వరస్వామి దేవస్థానంలో భక్తులకు సౌకర్యాల కల్పనలో ఏటా లోపం కనిపిస్తోంది. వీఐపీల తాకిడితో సామాన్యులకు దర్శనం కష్టతరంగా మారుతుంది. దేవాదాయ శాఖ సత్రాలు ఉన్నా దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు బస చేసే అవకాశం లేదు. అభిషేకాలు చేయించుకోవాలంటే మరుగుదొడ్లు దాటుకుని ఆ మండపానికి చేరుకోవాలి. ఆలయ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారుతోంది.అధ్వానంగా రేవులు.. ఆచంట మండలంలోని గోదావరి తీర ప్రాంతంలో పెద్దమల్లం, కోడేరు, కరు గోరుమిల్లి, అయోధ్యలంక, భీమలాపురం గ్రామాల్లో ఉన్న రేవులు అధ్వానంగా ఉన్నాయి. కరుగోరుమిల్లి రేవు వరదల సమయంలో కొట్టుకుపోయింది. పెద్దమల్లం, కోడేరు రేవులు మట్టితో నిండాయి. ఈ రేవుల్లో మహిళలు దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక వసతులు కల్పించకపోవడంతో ఏటా అవస్థలు పడుతున్నారు. కొద్దిపాటి వర్షానికే గోస్తనీ డ్రెయిన్ పొంగి నత్తారామేశ్వరంలోని రామేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలోకి నీరు వస్తోంది. త్రిలింగ క్షేత్రంగా గుర్తింపు పొందిన ఇక్కడికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు.

## రెండు స్కానింగ్ యంత్రాలు సీజ్

**కామారెడ్డి, ,తెలంగాణ దిశ:** కామారెడ్డిలో రెండు స్కానింగ్ (సోనోగ్రఫీ) యంత్రాలను సీజ్ చేసినట్లు డీఎంహెచ్‌వో చంద్రశేఖర్ తెలిపారు. కారులో స్కానింగ్ మిషన్‌ను తరలిస్తుం డగా, పక్కా సమాచారంతో పోలీసులు, వైద్యారోగ్యశాఖ అధికారులు అశోక్‌నగర్ రైల్వేగేట్ వద్ద పట్టుకున్నారు. డ్రైవర్‌ను విచారించగా,
మరో అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ శ్రీరాంనగర్ కాలనీలోని ఓ ఇంట్లో ఉందని సమాచారమిచ్చాడు.దీంతో అధికారులు ఆ మిషన్‌ను కూడా స్వాధీనం చేసుకుని పీసీ అండ్ పీఎన్‌డీటీ యాక్ట్ కింద సీజ్ చేసినట్లు డీఎంహెచ్‌వో తెలిపారు. పట్టణానికి చెందిన ఇట్టం సిద్దిరాములుకు సంబంధించిన కారులో లింగ నిర్ధారణ యంత్రం లభించిందన్నారు. అలాగే, ఓ ఇంట్లో మరో యంత్రాన్ని స్వాధీనం చేసుకుని, కోర్టులో సమర్పించినట్లు తెలిపారు. గతంలో కూడా సిద్దిరాములు కుటుంబానికి సంబంధించిన వారు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ పట్టుబడగా, తాజాగా వారి కారులోనే మిషన్ దొరకడం కలకలం రేపింది.

# వసతి గృహాలను పట్టించుకోరా?

**ఇబ్రహీంపట్నం,తెలంగాణ దిశ:** బీసీ, ఎస్సీ,ఎస్టీ సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్య తరగతి విద్యార్థులకు సమస్యలు తప్పడం లేదు. ఏళ్లు గడుస్తున్నా సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవ డంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో వెనుకబడిన, షెడ్యూల్డు కులాలకు చెందిన బాలుర, బాలికలకు వేర్వేరుగా సంక్షేమ వసతి గృహాలున్నాయి. అద్దె భవనాల్లో కొనసాగుతు న్న వసతిగృహాల్లో సరిపడా స్నానపు గదులు, మరుగుదొడ్లు లేవు. ప్రభుత్వ పాఠశాలలకు దూరంగా నిర్మించడంతో విద్యార్థులను చేర్పించేందుకు తల్లిదండ్రులు విముఖత చూపడంతో చాలా చోట్ల ఖాళీలున్నాయి. వసతిగృహం పేరు: బీసీ సంక్షేమ వసతి గృహం విద్యార్థుల సంఖ్య: 52 కిటికీలు, తలుపులు: అన్నింటికి ఉన్నాయి విద్యుత్తు వైర్లు, ఫ్యాన్లు, లైట్లు: సరిపడా ఉన్నాయి మరుగుదొడ్లు, స్నానపు గదులు: ఉన్నాయి ఇతర సమస్యలు: బీసీ వసతి గృహాల్లో విద్యార్థులకు మంచాలు, పరుపులు ఇవ్వక పోవడంతో నేల మీదనే నిద్రిస్తున్నారు. విద్యార్థులకు రాతపుస్తకాలు, స్టడీ మెటీరియల్, బెడ్‌షీట్, కార్పెట్, నాలుగు జతల దుస్తులు, ప్రభుత్వం ఇచ్చే రూ.62 రాలేదు. మూడు మరుగుదొడ్లు, మూడు స్నానాల గదులున్నాయి ఈ ఏడాది ఇప్పటివరకు విద్యార్థులకు రాతపుస్తకాలు, దుప్పట్లు అందలేదు. ప్రస్తుతం ఉన్న వాటితోనే నెట్టుకోస్తున్నారు. అద్దె భవనంలో చిన్న గదులు ఉండటంతో వెంటిలేషన్ సౌకర్యం లేదు. ప్రభుత్వం స్పందించి బీసీ బాలుర వసతిగృహం నిర్మించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. 3 స్నానాల గదులు, 2 మరుగుదొడ్లు మాత్రమే ఉ



న్నాయి అద్దె భవనంలో నిర్వహిస్తున్న సంక్షేమ వసతి గృహం ఇరుకు గదులతో విద్యార్థులకు అసౌకర్యంగా ఉంది. పై అంతస్థులోని గదిలో ట్రంకు పెట్టెలు, పనికిరాని సామగ్రితో నింపారు. ఇప్పటి వరకు విద్యార్థులకు రాతపుస్తకాలు, దుప్పట్లు, దుస్తులు సరఫరా కాలేదు. ప్రభుత్వ పాఠశాల దూరంగా ఉండటంతో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరడంలేదని వార్డెన్ శ్రీకళ తెలిపారు. భోజనం చేసేందుకు ప్రత్యేక డైనింగ్ హాల్ లేకపోవడంతో ప్రభుత్వం నుంచి అందించిన టేబుళ్లు ఆరుబయటే వేయాల్సి వచ్చింది. రాత్రి వేళలో విద్యార్థులు చదువుకునేందుకు ప్రత్యేక గదిలేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. శుద్ధ జలాలు అందించేందుకు పరికరాలు అందించినప్పటికీ మరమ్మతు చేయకపోవడంతో బయట నుంచి తీసుకొచ్చి అందిస్తున్నారు.

# భవిష్యత్తు ప్రణాళికలు.. ప్రత్యామ్నాయ పనులు



**మెట్‌పల్లి, ,తెలంగాణ దిశ:** మెట్‌పల్లి, కోరుట్ల డివిజన్లలో సమస్యలు పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించేలా ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ నడుం బిగించింది. భవిష్యత్తు ప్రణాళికలతో పాటు ప్రత్యామ్నాయ ఫీడర్ల అనుసంధానం, విద్యుత్తు ఉపకేంద్రాల ఆధునికీకరణ పనులను చేపడుతున్నారు. ఒకచోట సమస్య తలెత్తినా మరోచోట నుంచి సరఫరా కొనసాగేలా పనులు కొనసాగుతున్నాయి. రాబోయే అయిదేళ్ల కాలానికి డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని అదనపు ఉపకేంద్రాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించారు. మెట్‌పల్లి విద్యుత్తు డివిజన్ పరిధిలో కోరుట్ల డివిజన్‌తో పాటు ఏడు రెవెన్యూ మండలాలు, నాలుగు ఆపరేషన్ సబ్‌డివిజన్లతో కలిపి 134 గ్రామాల్లో సేవలందిస్తున్నారు. అన్ని కేటగిరీలు కలిపి 2,15,609 సర్వీసులుం డగా, కోరుట్ల, గోధూర్, కథలాపూర్‌లలో 132/33 కేవీ ఉపకేంద్రాలు, డివిజన్ పరిధిలో 33 కేవీ ఫీడర్లు 23, 33/11 కేవీ ఉపకేంద్రాలు 53, 11 కేవీ ఫీడర్లు 256లతో విద్యుత్తు సరఫరా కొనసాగుతోంది. ప్రధానంగా మూడో వంతు సర్వీసులు వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించినవే. నాణ్యమైన విద్యుత్తు అందించడానికి ఇప్పటికే పల్లె, పట్టణ ప్రగతి, డీఎన్నార్ డ్రైవ్,గ్రామాల దత్తతకార్యక్రమాల్లో పలు చోట్ల పాత ఇనుప స్తంభాలు, కాలం చెల్లిన విద్యుత్తు తీగలతో పాటు ఉపకేంద్రాల్లో మరమ్మతు, వివిధ రకాల పనులు చేపట్టారు.


ప్రస్తుతం భారీ వర్షాలు, ఈదురు గాలులు, బ్రేక్‌డౌన్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఒక చోట సమస్య ఏర్పడినా విద్యుత్తు సరఫరాకు ఆటంకం కలగకుండా మరో చోట నుంచి నాణ్యమైన విద్యుత్తు అందిం చడానికి ప్రతి 33/11 కేవీ ఉపకేంద్రానికి ఒకట్రెండు ప్రత్యామ్నాయ ఫీడర్ల అనుసంధానంపై దృష్టిసారించారు.

ఇప్పటికే మొగిలిపేట-దాంరాజ్‌పల్లి, యామాపూర్-రాఘవపేట, చౌలమద్ది-జగ్గాసాగర్, గోధూర్-మెట్‌పల్లి, వెల్లుల్ల-బండలింగాపూర్, కథలాపూర్-బొమ్మెన, రేగుంట-వీవీరావుపేట, కథలాపూర్-తాండ్ర్యాల, కథలాపూర్ 132కేవీ-కథలాపూర్ 33కేవీ, గోవిందారం-మేడిపల్లి, చిట్టాపూర్-వేంపేట, గోధూర్-డబ్బా నీటి శుద్ధికేంద్రం అనుసంధాన పనులు క్షేత్రస్థాయిలో పురోగతిలో ఉన్నాయి.

రాబోయే అయిదేళ్ల కాలంలో డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని నాణ్యమైన విదుత్తు సరఫరా చేసే దిశగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశారు. డివిజన్ పరిధిలో కొత్త ఉపకేంద్రాలు, ఫీడర్లు, నియంత్రికల ఏర్పాటుకు సంబంధిత అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందుల్లో ప్రధానంగా గుండంపల్లి, కాచారం, రాజేశ్వర్‌రావుపేటలలో 132/33 కేవీ ఉపకేంద్రాల ఏర్పాటును ప్రతిపాదించగా, ఏర్పాటు సాధ్యాసాధ్యాలపై విద్యుత్తు సౌధలో అధ్యయనంలో ఉన్నట్లు తెలుస్తోంది.

# ఇప్పటికైనా మార్పు వచ్చేనా!

**గోదావరిఖని,తెలంగాణ దిశ:** విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ఉద్యోగులపై చర్యలు తీసుకోవడంతో నగరపాలిక నిర్వహణ మెరుగు పడుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. క్రమం తప్పకుండా ఆకస్మిక తనిఖీలు చేస్తానని, నిర్వహణ తీరు మెరుగు పరచుకోకుంటే చర్యలు తప్పవని నిర్వహించిన నగరపాలిక సమీక్షలో కలెక్టర్ పేర్కొన్నారు. నగరంలో పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడంటూ పారిశుద్ధ్య తనిఖీ అధికారిని ప్రభుత్వానికి సరెండర్ చేశారు. సుదీర్ఘకాలంగా విధులకు గైర్హాజరవుతున్న బిల్ కలెక్టర్‌ను సస్పెండ్ చేశారు. నగరపాలక ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షించేందుకు ముగ్గురు అధికారులతో పాటు వారికి సహాయకులుగా 12 మంది పారిశుద్ధ్య పర్యవేక్షకులున్నారు. క్షేత్రస్థాయిలో సహాయ పర్యవేక్షకులు మాత్రమే పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేపడుతుండగా పర్యవేక్షకులు మాత్రం అప్పుడప్పుడు క్షేత్రస్థాయి పర్యవేక్షణకు వెళుతూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఒకరిపై ఒకరు ఆరోపణలు గుప్పించుకోవడం మినహా పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి సారించడం లేదనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఇంటింటా చెత్త సేకరణ మొదలుకొని సేంద్రియ ఎరువు తయారీలో ఒకప్పుడు రామగుండం నగరపాలిక ముందంజలో ఉండగా ఇప్పుడు పూర్తిగా గాడి తప్పింది. రహదారుల వెంట చెత్తకుప్పలు దర్శనమిస్తూనే ఉన్నాయి. నగరపాలక కార్యాలయంలో తప్పనిసరిగా బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేయాలని జిల్లా పాలనాధికారి ఆదేశించడంతో సమయపాలన కొంత మెరుగు పడే అవకాశమున్నట్లు పలువురు భావిస్తున్నారు. పారిశుద్ధ్య విభాగంలోని కొందరు కార్మికులు ఒకరికి బదులుగా ఒకరు విధులకు వస్తుండగా కొందరు విధులకు రాకుండానే వేతనాలు పొందుతున్నారనే ఆరోపణలున్నాయి. కొందరు తాజా, మాజీ ప్రజాప్రతినిధుల ఇళ్లల్లో పనిచేస్తున్నట్లు సమాచారం. నగరపాలక కమిషనర్‌గా శ్రీకాంత్ బాధ్యతలు చేపట్టిన వెంటనే వీటిపై



దృష్టి సారించి ఇళ్లల్లో పనిచేసేవారిని వెనక్కి పిలిపించడంతో పాటు హాజరులో అక్రమాలను అరికట్టేలా నిరంతరంగా క్షేత్రస్థాయి పర్యటన చేపట్టడంతో కొంత మేరకు ప్రయోజనం చేకూరుతోంది. తమకు బిల్లుల చెల్లింపుల్లో సంబంధిత విభాగానికి చెందిన ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ గుత్తేదారులు స్వయంగా జిల్లా పాలనాధికారికి ఫిర్యాదు చేయడం గమనార్హం. కార్పొరేషన్‌లో డంపింగ్ యార్డు సమస్య తీవ్రంగా ఉంది. నగరంలో సేకరించిన చెత్తను ఎక్కడ పడేయాలో తెలియని అయోమయ పరిస్థితుల్లో గోదావరి ఒడ్డున వ్యర్థాలను పడేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక చర్యలు చేపడుతున్నాం. జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు ప్రణాళికాబద్దంగా నిర్వహణను మెరుగు పరుస్తాం. నగరంలోని పారిశుద్ధ్య కార్మికులంతా పనులు నిర్వహించాల్సిందే. బయోమెట్రిక్ యంత్రాలను తెప్పించేందుకు టెండరు పిలిచాం. త్వరలోనే పూర్తిస్థాయిలో బయోమెట్రిక్ హాజరు అమలు చేస్తాం. నగరపాలికలోని వివిధ విభాగాల్లో సమయపాలన, నిర్వహణను మెరుగుపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం.

# ప్రతిపాదనలే.. పనులెక్కడ?



**పుత్తూరు,తెలంగాణ దిశ:** జిల్లాలోని మార్కెట్ కమిటీ పరిధిలోని రోడ్లు అభివృద్ధికి రెండేళ్ల క్రితం మార్కెటింగ్ శాఖ అధికారులు హడావుడిగా ప్రతిపాదనలు పంపాలని కోరారు. దీంతో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 22 మార్కెట్ కమిటీల పాలకవర్గ సభ్యులు, కార్యదర్శులు హడావుడిగా వాటిని గుర్తించి జిల్లా అధికారులకు నివేదించారు. వాటికి పంచాయతీ రాజ్‌శాఖ ద్వారా అంచనాలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మొత్తం 257 పనులు, 712.5 కిమీ మేర రోడ్లకు రూ.70.66 కోట్లు అవసరమని నివేదించారు. ఇంతవరకు బాగానే ఉన్నా ఆయా కమిటీల పరిధిలో ఉన్న ఆస్తులను నాబార్డుకు తనఖా పెట్టి నిధులు తెచ్చి రోడ్లు అభివృద్ధి చేయాలని ప్రభుత్వం తలచింది. ఇందుకు నాబార్డు అంగీకరించలేదు. ఫలితంగా రెండేళ్లుగా ఈ దస్త్రాలు ప్రభుత్వం రద్దు చేయడంతో ప్రస్తుతం కమిటీల్లో వేతనాలకు కూడా వెంపర్లాడాల్సిన దుస్థితి. కమిటీలకు ఆదాయం పుష్కలంగా ఉన్న సమయంలో గ్రామాల్లో పశువైద్య శిబిరాలు, రోడ్ల మరమ్మతులకు నిధులు ఆయా కమిటీల ఆదాయం నుంచి కొంత ఖర్చు చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ఈ నేపథ్యంలో కమిటీలను తనఖా పెట్టి రుణాలు పొంది రోడ్లు నిర్మాణం చేపట్టాలన్న ప్రభుత్వం ఆలోచనకు నాబార్డు గండి కొట్టింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదించిన రోడ్ల మరమ్మతులు గత రెండేళ్లుగా చేపట్టలేదు.

# నకిలీ పట్టాలు.. అడ్డగోలు తవ్వకాలు!

**అనకాపల్లి,తెలంగాణ దిశ:** కొత్తూరు, సత్యనారాయణపురం, సంపతిపురం పంచాయతీల పరిధిలోని జగనన్న లేఅవుట్లు, కాలనీల్లో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయని కూటమి ప్రతినిధులు జ్యోతుల గణేష్, మేడిశెట్టి సత్తిబాబు, కోన శ్రీనివాసరావు ఆరోపించారు. కొత్తూరు, తుమ్మపాల తదితర ప్రాంతాలకు వారికి కేటాయించిన జగనన్న కాలనీలు, ప్రభుత్వ స్థలాలను కూటమి ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ పాలనలో సంపతిపురం పంచాయతీ పరిధిలోని సర్వే సంఖ్య 2/2 లో లేఅవుట్‌లో 303 మంది ప్లాట్లు కేటాయించారని, ఇక్కడ అదనంగా మరో 84 నకిలీ పట్టాలను వైకాపా నాయకులు పుట్టించారన్నారు. వీటిపై ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలన్నారు. సత్యనారాయణపురం పంచాయతీ పరిధిలో 80 నుంచి 90 వరకూ బోగస్ పట్టాలు సృష్టించి అమ్మకాలు చేశారని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇచ్చిన పట్టాలన్నీ ఆ పార్టీ వారికే ఇచ్చారన్నారు. కొత్తూరుకు చెందిన వైకాపా నాయకుడు నిర్మాణ సమయంలో టోల్ గేట్లు పెట్టి, అదనపు ధరలకు నిర్మాణ సామగ్రి విక్రయించి, పట్టాలు అమ్మి రూ. కోట్లు గడించారని ఆరోపించారు. లేఅవుట్‌ను ఆనుకొని ఉన్న కొండ నుంచి సుమారు 1500 లారీల కంకర తవ్వి అమ్మేసుకున్నారని ఆరోపించారు. కాలనీలో బినామీదారులతోనే నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. సత్యనారా యణపురం పంచాయతీ పరిధిలో ఓ వ్యక్తి వందల స్థలాలను



అమ్మకాలు చేశారని ఆరోపించారు.

కొత్తూరు, పిసినికాడ, సత్యనారాయణపురం, పిసినికాడ పంచాయతీల్లోని కాలనీల్లో జరుగుతున్న అన్ని నిర్మాణాలను వెంటనే నిలుపుదల చేయాలన్నారు. వారి పట్టాలు, కేటాయించిన స్థలాలపై ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలన్నారు. అక్రమ నిర్మాణాలను అడ్డుకుంటామన్నారు. ఈ అక్రమాలపై ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, కూటమి పార్టీల నేతలకు ఫిర్యాదు చేస్తున్నామన్నారు. నాయకులు మేడిశెట్టి నూకరాజు, పందల సత్య గోవింద్, నీటిపల్లి రాజు, బర్ల నాగరాజు, వేపాడ సత్తిబాబు, వేజర్ల వర్మ, మద్దాల సుబ్రహ్మణ్యం, కారుచిన్న అడివి రాజు, మోసూరి నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# మేహాద్రి రిజర్వాయర్‌కు ముప్పు..!

వన్‌టౌన్ నిర్వహణ వైఫల్యం మేహాద్రి రిజర్వాయర్‌కు శాపంగా మారింది. వైకాపా ప్రభుత్వ హయాంలో దీని గురించి ఏమాత్రం పట్టించుకోలేదు. ఫలితంగా నాలుగు గేట్లు పనిచేయడం మానేశాయి. ఇది నీటిపారుదల శాఖకు చెందిన ప్రాజెక్టు. అయినప్పటికీ ఈ నీటిని నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు జీవీఎంసీ వినియోగిస్తోంది. ప్రస్తుతం రిజర్వాయర్ గేట్లు పనిచేయకపోవడాన్ని అధికారులు గుర్తించారు. భారీ వరద వస్తే రాయలసీమలోని అన్నమయ్య ప్రాజెక్టు మాదిరిగా తయారయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రిజర్వాయర్ నిర్మాణం చేసినప్పుడు ఏర్పాటు చేసిన గేట్లనే ఇప్పటికీ వినియోగిస్తున్నారు. గత కొన్నేళ్లుగా వీటి నిర్వహణ గురించి పట్టించుకున్న నాథుడు లేడు. వైకాపా పాలనలో నిధులు విడుదల కాకపోవడంతో కనీసం గేట్లకు గ్రీజ్ సైతం రాయలేకపోయారు. ఫలితంగా గేట్లను పైకి లేపడం, కిందకు దించడం సాధ్యపడడం లేదు. ప్రస్తుత పరిస్థితిలో వాటిని మార్చాల్సి ఉందని నీటిపారుదలశాఖ చీఫ్ ఇంజినీరు (సీఈ) ఎస్.సుగుణాకరరావు చెప్పారు. కొత్తవి ఏర్పాటు చేయాలంటే రూ.4కోట్ల వరకు అవసరమని



ప్రతిపాదించామని, రిజర్వాయర్ నీటిని జీవీఎంసీ వినియోగిస్తున్నందున ఆ నిధులు ఇవ్వాలని అధికారులను కోరామన్నారు. రెండు విడతల్లో నిధులు ఇచ్చేందుకు అంగీకారం తెలిపారన్నారు. నిధులు రాగానే ప్రస్తుతం ఉన్న ఆరుగేట్లలో పాడైన నాలుగింటిని మార్పు చేస్తామన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో నీటిపారుదల ప్రాజెక్టుల నిర్వహణకు రూ.21.81 కోట్లు విడుదల చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు.

# అరకొర వసతులు.. అవస్థల చదువులు



**కొయ్యలగూడెం,తెలంగాణ దిశ:** బరకంపై కూర్చున్న వీరు కొయ్యలగూడెం మండలం పొంగుటూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఆరో తరగతి విద్యార్థులు. ఈ పాఠశాలకు నాడు-నేడు రెండో విడతలో రూ.1.60 కోట్లతో 10 గదులు మంజూరు కాగా ఆ తరువాత వాటిని ఏడుకు కుదించారు. ప్రధాన నిర్మాణాలు పూర్తయినా ఇసుక, సిమెంటు సరఫరా సక్రమంగా లేక గదుల్లో చేయాల్సిన పనులు నిలిచిపోయాయి. అరకొర వసతుల మధ్య ఆ గదుల్లోనే టైల్స్ లేకుండా డెస్క్‌లు వేసి బోధిస్తున్నారు. పక్కనే అసంపూర్తిగా ఉన్న ఆర్బీకే భవన శ్లాబు నిర్మాణం కింద ఆరో తరగతి నిర్వహిస్తున్నారు. శిథిల భవనంలో..మండవల్లి మండలంలో రూ.32.58 కోట్లతో 22 పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టి రెండున్నరేళ్లయినా ఒక్కటీ పూర్తి కాలేదు. చింతపాడు జడ్పీ ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. వేరే దారి లేక శిథిల గదుల్లోనే విద్యార్థులు, ఉపాధ్యాయులు బిక్కుబిక్కుమంటూ నెట్టుకొస్తున్నారు. కొయ్యలగూడెం గ్రామీణ, ఉంగుటూరు, జంగారెడ్డిగూడెం, మండవల్లి, న్యూస్‌టుడే: నాడు-నేడు రెండో విడతలో జిల్లాలోని పాఠశాలల్లో చేపట్టిన నిర్మాణాలు ఒక్కటంటే ఒక్కటీ పూర్తి కాలేదు. మంజూరైన అదనపు తరగతి గదులను ఆ తర్వాత కుదించడం, ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఆ సంఖ్యను మరింత తగ్గించడం వంటి చర్యలతో క్షేత్రస్థాయిలో గందరగోళం నెలకొంది. తొలి విడత నిధులు ఖాతాల్లో పడిన చోట్ల పాఠశాలల కమిటీలు ఉత్సాహంగా పనులు మొదలుపెట్టినా, ఆ తర్వాత విధించిన షరతుల చట్రంలో ఇమడలేక కొట్టుమిట్టాడారు. ఉదాహరణకు కొయ్యలగూడెం మండలం కన్నాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.1.28 కోట్లతో తొలుత 11 గదులు మంజూరు కాగా ఆ తర్వాత వాటిని 8కి కుదించారు. గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు నాలుగేసి గదుల కోసం శ్లాబు నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో నాలుగు గదులు పూర్తి చేశారు. పైన మరో నాలుగింటి పనులు చేపట్టనున్న తరుణంలో అక్కడితో ఆపేయమంటూ మౌఖిక ఆదేశాలు రావడంతో నిలిచిపోయాయి. ఇదే పరిస్థితి పలు పాఠశాలల్లో నెలకొంది. ఆయా పాఠశాలల ఖాతాల్లో సొమ్ములున్నా అనుమతులు లేకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదన్నది తల్లిదండ్రుల ఆవేదన. ఉంగుటూరు మండలం చేబ్రోలు ఉర్దూ పాఠశాలలో ఒకటి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులు 101 మంది ఉన్నారు. ఆరుగురు ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. రెండు గదులు మాత్రమే ఉన్నాయి.

ఒక గదిలో 1,2,3,6, మరో గదిలో 7, 8, వరండాలో 4, 5 తరగతులు నిర్వహిస్తున్నారు. తెదేపా హయాంలో గాంధీనగర్‌లో రూ.23.70 లక్షలతో మూడు గదుల భవనం నిర్మించినా వసతులు లేక విద్యార్థులను అక్కడికి తరలించలేదు. నాడు-నేడులో అదే భవనానికి 2022లో రూ.31.92 లక్షలు కేటాయించగా రివాల్వింగ్ ఫండ్ రూ.18.90 లక్షలతో పాటు అదనపు తరగతి గది కూడా మంజూరైంది. ప్రధాన నిర్మాణం పూర్తయినా నిధులు లేక మిగిలిన పనులు నిలిచిపోయాయి. దీంతో ఇరుకు గదుల్లోనే విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు. మొత్తంగా రూ.42.60 లక్షలు వెచ్చించి నిర్మించిన భవనం నిరుపయోగంగా ఉంది. జంగారెడ్డిగూడెం జడ్పీ ఉన్నత పాఠశాల 1,400మందికి పైగావిద్యార్థులతో జిల్లాలోనే అతి పెద్దది. ఇక్కడ 30 సెక్షన్లు ఉన్నాయి. 6, 7 తరగతులకు గదులు లేవు. వరండా, భోజనశాలలో ఒకే చోట 4, 5 తరగతులు నిర్వహిస్తున్నారు. పుస్తకాల గోదాము కోసం నాలుగు గదులు కేటాయించారు. నాడు-నేడులో తొలుత 20 గదులు మంజూరు చేసి మూడు రద్దు చేశారు. సుమారు రూ.2 కోట్లతో 17 గదులను మూడు అంతస్తులుగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆరింటికి శ్లాబ్ వేశారు. గోడల నిర్మాణం కొంత జరిగింది. సిమెంట్, ఇసుక కొరతతో తరగతి గదుల్లో కనీసం ఒక్కటంటే ఒక్కటీ పూర్తి కాలేదు. ఇంకా రెండంతస్తుల శ్లాబ్ వేయాలి.

# కానరాని చేప నారు ఉత్పత్తి

ఉంగుటూరు ఉంగుటూరు మండలం బాదంపూడిలోని మత్స్య కేంద్రం చేప నారు ఉత్పత్తి కేంద్రంగా ఉమ్మడి రాష్ట్రంలో పేరుగాంచింది. దీన్ని 1961లో 14.06 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. విశాల ప్రాంగణం, ఉత్పత్తికి అనువైన చెరువులతో జాతీయ, ఆర్‌అండ్‌బీ రహదారులకు చేరువగా ఉంది. మత్స్య సహకార సంఘాలు, ఆక్వా రైతులకు మార్కెట్ ధర కన్నా తక్కువకు చేప పిల్లలను విక్రయిస్తుండటంతో వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న కేంద్రం నిర్వహణ గాడి తప్పుతోంది. బాదంపూడి మత్స్య కేంద్రంలో ఏటా జూన్ నెలలో చేప నారు ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఈసారి జులై మొదటివారం వచ్చినా ప్రక్రియ ప్రారంభం కాలేదు. తొలుత చేప నారు ఉత్పత్తి లక్ష్యం 2 కోట్లుగా ప్రభుత్వం నిర్దేశించింది. అంచలంచెలుగా ఉత్పత్తి లక్ష్యాన్ని పెంచుతూ వచ్చారు. ఈ సంవత్సర లక్ష్యం 20 కోట్లకు చేరింది. ఇక్కడ ఉత్పత్తి చేసిన చేప నారును స్థానిక మత్స్య కేంద్రానికి, తణుకు, నరసాపురం, కొవ్వలి, ఏలూరు, కృష్ణా జిల్లాలోని మోటూరు, పెనమలూరు ప్రభుత్వ చేపల పెంపకం కేంద్రాలకు సరఫరా చేస్తారు. స్థానిక మత్స్య కేంద్రంలో 2 కోట్ల చేప నారు నుంచి 25 లక్షల చేప పిల్లలను ఉత్పత్తి చేస్తారు. వీటిని గోదావరి నది, పోగొండ, జల్లేరు జలాశయాల్లో వదులుతారు. ఆడ, మగ చేపలను 2:3 నిష్పత్తిలో తీసుకుని ఓవాటైడ్ లేదా ఓవాప్రీమ్ ఇంజెక్షన్ చేసి బ్రీడింగ్ ఫూల్‌లో వేస్తారు. 12 గంటల్లో తల్లి చేపలు గుడ్లు పెడతాయి. మగ చేపలు మిల్ట్ (తెల్లని ద్రవపదార్థం) విడుదల చేస్తాయి. అనంతరం చేపలను బయటకు తీసేస్తారు. గుడ్లు, మిల్ట్ బాహ్య ఫలదీకరణ చెంది 72 గంటల తర్వాత ఈ గుడ్ల నుంచి చేప నారు ఉ



త్పత్తి అవుతుంది. దీన్ని 21 రోజుల పాటు సిమెంట్ తొట్టెల్లో పెంచుతారు. తవుడు, వేరుశనగ పిండి నీటిలో కలిపి ఆ మిశ్రమాన్ని ఆహారంగా వేస్తారు. 15 నుంచి 20 రోజుల్లో అంగుళం సైజు పిల్లలు(ఫ్రై)గా మారతాయి. వీటిని 60 రోజుల పాటు లోతు తక్కువగా ఉన్న చిన్న చిన్న చెరువుల్లోకి వదులుతారు. అ తయారవుతాయి.

బాదంపూడి మత్స్య కేంద్రంలో ఒక సహాయ సంచాలకుడు (ఏడీ), ముగ్గురు ఎఫ్‌డీవోలు, ఇద్దరు ఫీల్డ్‌మెన్లు, ఆరుగురు ఫిషర్‌మెన్లు, ఇద్దరు వాచ్‌మెన్లు, ఒక అటెండర్ ఉండాలి. ప్రస్తుతం ఏడీ, ఇద్దరు ఎఫ్‌డీవోలు, ఇద్దరు ఫీల్డ్‌మెన్లు మాత్రమే ఉన్నారు. సిబ్బంది కొరతతో గత ఎనిమిదేళ్లుగా లక్ష్యాలను అధిగమించడం కష్టతరంగా మారింది. దీనిపై ఏడీ బి.నర్సయ్య మాట్లాడుతూ త్వరలోనే చేప నారు ఉత్పత్తి ప్రక్రియను ప్రారంభిస్తామన్నారు. సిబ్బంది కొరతను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# నివురుగప్పిన నిప్పులా ఇజ్రాయెల్

నస్రల్లా మరణం తర్వాత ఇరాన్.. ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈదాడులకు ప్రతీకారం తీర్చుకునే ందుకు ఇజ్రాయెల్ సన్నద్ధ మవుతుందనే వార్తలతో పశ్చిమాసియాలో పరిస్థితులు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. ఈ క్రమంలో ఇరాన్ దౌత్యవేత్త ఒకరు కీలక వ్యాఖ్యలు చేశారు. నెతన్యాహు సర్కారు తమపై ప్రతీకార దాడులకు పాల్పడితే దానికి అమెరికానే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఐక్యరా జ్యసమితికి ఇరాన్ రాయబారి అమీర్ సయూద్ ఇరావని అన్నారు. ఈ మేరకు ఆయనఐరాస చీఫ్ ఆంటోనియా గుటెరస్,భద్రతా మం డలి స్విస్ ప్రెసిడెన్సీలకు లేఖ రాశారు. ఇరాన్ క్షిపణి దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్‌దాడుల ప్రణాళికపై తనకు అవగాహన ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. దీంతో బైడెన్ వ్యాఖ్యలపై అమీర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.'తమపై ఇజ్రాయెల్ చేసే చట్టవిరుద్ధమైన సైనిక దురాక్రమణపై అమెరికా మౌనంగా ఉంటుందంటే ఆ దేశానికి మద్దతివ్వడమే అవుతుంది. బైడెన్ తాజా ప్రకటన తీవ్ర ఆందోళనకరమైనది, రెచ్చగొట్టే విధంగా ఉంది. అంతర్జాతీయ చట్టాలు, ఐరాస ప్రాథమిక సూత్రలను ఉల్లంఘిస్తూ ఇరాన్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేసే దురాక్రమణ చర్యలకు అమెరికా పూర్తి బాధ్యత వహించాల్సి ఉ



ంటుంది' అని ఇరావని ఆ లేఖలోపేర్కొన్నారు. ఇక, అక్టోబరు 1వ తేదీన ఇరాన్ భారీ బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయెల్‌పై దాడులు చేసింది. వీటిల్లో కొన్ని లక్ష్యాలకు అత్యంతసమీపంలో పడ్డాయి. మిగిలిన వాటిని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అడ్డుకొన్నాయి. దీనికి ప్రతీకార చర్య తప్పదని టెల్ అవీవ్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే టెహ్రాన్‌పై దాడులకు ఇజ్రాయెల్ సైన్యాన్ని సిద్ధం చేసిందనే వార్తలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి.

# ఉత్తర గాజాలో ఇజ్రాయిల్ బీభత్సం


బీరుట్: తెల్లవారు జాము నుంచి గాజావ్యాప్తంగా ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో 33మంది పాలస్తీనియన్లు మరణించారు. వీరిలో 18మంది జాబాలియా శరణార్ధ శిబిరానికి చెందిన వారే. మరోవైపు ఉత్తర గాజాలో ప్రజల బలవంతపు తరలింపు కొనసాగుతోంది. ప్రజలను బలవంతంగా అక్కడ నుండి తరలిపోయేలా ఆదేశాలు జారీ చేయడం, అలాగే మారణహోమం కొనసాగించడం ద్వారా ఉత్తర ప్రాంతాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయాలని ఇజ్రాయిల్ ప్రయత్నిస్తోందంటూ ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కార్యాలయం ఆందోళన వ్యక్తం చేసింది. ఇదిలావుండగా, బీరుట్‌లోని దక్షిణ శివార్లలో ఇజ్రాయిల్ 12 క్షిపణులతో దాడి జరిపింది. ఇలాగే జరిపిన దాడిలో 16మంది మరణించారు. తాజా దాడిలో ఎంతమంది చనిపోయారో ఇంకా వివరాలు తెలియరాలేదు. దక్షిణ లెబనాన్‌లో శాంతి పరిరక్షక దళాలు ఉపయోగించే టవర్‌ను ఇజ్రాయిల్ ఆర్మీ బుల్డోజర్లు నేలమట్టం చేశాయి. లెబనాన్‌లో ఐక్యరాజ్య సమితి తాత్కాలిక బలగాలు (యుఎన్‌ఐఎఫ్‌ఐఎల్)పై ఇది తాజా దాడి అని యూఎన్ పేర్కొంది. గాజాలో ఇప్పటివరకు 42,603మంది మరణించగా, 99,795మంది గాయపడ్డారు. ఉత్తర గాజాలో పరిస్థితి బీభత్సంగా వుందని యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ అధికారి వ్యాఖ్యానించారు. అనూహ్యమైన, భయానకమైన పరిస్థితులను వారు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత 12మాసాల నుంచి నిరంతరంగా కొనసాగుతున్న దాడులు, పదేపదే ఒకచోట నుండి మరోచోటకు తరలింపులు, ఖాళీ చేయడం, వరుస దాడుల కారణంగా అస్తవ్యస్థమైన ప్రజా జీవనం, ప్రాణ, ఆస్తి నష్టం, విధ్వంసం, ఆహారం, నీరు లేని దారుణమైన పరిస్థితులతో ప్రజలు అల్లాడిపోతున్నారని ఐక్యరాజ్య సమితి పాలస్తీనా శరణార్థుల ప్రణాళికా విభాగం డైరెక్టర్ శామ్ రోస్ వ్యాఖ్యానించారు. గత రెండు వారాల్లో పరిస్థితులు మరీ దారుణంగా మారాయన్నారు. గాజాలో దక్షిణ, ఉత్తర, సెంట్రల్ ప్రాంతాలన్నీ లక్ష్యాలుగా మారాయన్నారు. బలవంతంగా ఇళ్లనుండి, శిబిరాల నుండి ప్రజలను ఖాళీ చేయిస్తున్నారని అన్నారు. ఒకపక్క అటూ



ఇటూ కదలకుండా వీల్లేని పరిస్థితులను సృష్టిస్తూ మరోపక్క శరణార్ధ శిబిరాలపై వరుస దాడులకు దిగడంతో ప్రజలకు ఏం చేయాలో పాలుపోని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. 17 రోజుల పాటు ఆహారం, నీరు, మందులు, సహాయం లేకుండా దుర్భర పరిస్థితుల్లో జీవించాల్సి వచ్చిందని డేర్ అల్ చెందిన హింద్ ఖౌదరి తెలిపారు. ఉత్తర గాజాకు ఏమీ రానివ్వని పరిస్థితి నెలకొందన్నారు. ఇంత దారుణాలు నెలకొన్న పాలస్తీనియన్లు తమ పోరాటాన్ని, ప్రతిఘటనను ఆపలేదన్నారు. ఎక్కడా సురక్షితమైన ప్రాంతమంటూ లేకుండా పోయిందన్నారు. దక్షిణ లెబనాన్ గ్రామంలో ఇజ్రాయిల్ ఆర్మీ ఇండ్లను పేల్చివేసింది. భీకరంగా దాడులు జరుగుతున్నాయని, ఆప్రాంతంలో ముందుకు చొచ్చుకుపోవడానికి ఇజ్రాయిల్ బలగాలు ప్రయత్నిస్తున్నాయని లెబనాన్ అధికార వార్తా సంస్థ తెలిపింది. గ్రామ శివార్లలో ఇజ్రాయిల్ ట్యాంకులు కనిపిస్తున్నాయని పేర్కొంది. ఇదిలావుండగా, అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ మధ్య ప్రాచ్యంలో పర్యటన ప్రారంభించారు. గాజాలో దాడులను ఆరంభించిన తర్వాత ఇది 11వసారి పర్యటించడం. ఇజ్రాయిల్ సహా ఇతర ప్రాంతీయ నేతలతో ఆయన చర్చలు జరుపుతారు. కాల్పుల విరమణ ప్రాముఖ్యతను తెలియజేస్తారని అమెరికా విదేశాంగ శాఖ తెలిపింది.

## భారత ఆర్థిక వ్యవస్థ ముందు అతిపెద్ద సవాలు

# ఉపాధి కల్పన- నిర్మలా సీతారామన్



భారత ఆర్థిక వ్యవస్థ ముందు ఉన్న అతి పెద్ద సవాలు ఉపాధి కల్పన అని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న నిర్మలా సీతారామన్.. ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి సహా పలు అంశాలపై మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ నూతన వృద్ధి అవకాశాలు అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో ఉందన్నారు. దేశీయంగా సమర్థత పెంచుకోవడంతో పాటు.. బయటి నుంచి వచ్చే సవాళ్లను తట్టుకునేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలను భావిస్తున్నట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. భారత్‌లోని పెట్టుబడి అవకాశాల గురించి ఆమె ప్రస్తావించారు. ఉపాధి కల్పనే దేశం ముందున్న అతిపెద్ద సవాలన్నారు. "చాలా మంది యువత డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారు. కానీ, తమకున్న అర్హతకు, సాధించిన ఉద్యోగానికివారు భావిస్తున్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కృత్రిమ మేధవంటి సాంకేతికతల్లో నైపుణ్యాన్ని అందించేందుకు యువతను సన్నద్ధం చేస్తోంది" అని ఆర్థిక మంత్రి అన్నారు. సదస్సులో యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్‌గురించి నిర్మలాసీతారామన్ ప్రస్తావించారు. ప్లాస్టిక్ కార్డుల నుంచి క్యూఆర్ కోడ్‌కు వేగంగా దేశం మారినట్లు ఆమె తెలిపారు. చిరు దుకాణాలు, కూరగాయల కోసం కూడా దీనిని వాడుతున్నామని అన్నారు. దీంతో, చెల్లింపులు మరింత పారదర్శకంగా మారాయని, నగదుపై ఆధారపడటం తగ్గిందన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సోలార్ పవర్ వంటి రెన్యువబుల్ ఎనర్జీ వైపునకు భారత్ వేగంగా మారుతోందన్నారు.

# సీక్రెట్ బంకర్లను టార్గెట్ చేసుకున్న ఐడీఎఫ్!


పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌ను హత్యతో ఈ దాడులు మరింత ఉద్రిక్తంగా మారాయి. హెజ్ బొల్లాకు చెందిన సీక్రెట్ బంకర్‌ను గుర్తించినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ ఒక వీడియో ప్రకటనను విడుదల చేశారు. "హెజ్‌బొల్లా ఆర్థిక మూలాలపై దాడులు కొనసాగుతున్నాయి. రాత్రి జరిపిన దాడుల్లో బంకర్‌ను ధ్వంసం చేశాం. అందులో భారీగా నగదు, బంగారాన్ని గుర్తించాం. ఇజ్రాయెల్‌పై దాడికి ఆ డబ్బునే వాడుతున్నారు. అంతేకాకుండా, బీరుట్ సిటీలో మరో సీక్రెట్ బంకర్ ఉంది. అల్-సాహెల్ ఆసుపత్రి కింద ఉన్న ఆ బంకర్‌లో వందల మిలియన్ల కొద్దీ డాలర్లు, బంగారం గుట్టలు ఉన్నట్లు తెలిసింది. దానిపై మేం ఇంకా దాడి చేయలేదు" అని హగారీ తెలిపారు. ఆ బంకర్‌లో 500 బిలియన్ డాలర్ల నగదు (భారత కరెన్సీలో దాదాపు రూ. 4,200కోట్లకు పైమాటే), బంగారం గుట్టలు ఉన్నట్లు అంచనా వేస్తున్నామని హగారీ తెలిపారు. ఈ సందర్భంగా బంకర్ ఉన్న ప్రాంతం మ్యాప్‌ను కూడా చూపించారు. ఈ ప్రాంతంపై తాము దృష్టిపెట్టినట్లు తెలిపారు. అయితే, తమ యుద్ధం హెజ్‌బొల్లాతో మాత్రమేనని, లెబనీస్ పౌరులతో కాదని మరోసారి స్పష్టం చేశారు. ఇకపోతే,




సీక్రెట్ బంకర్ ఉన్న ప్రాంతంలోని ఆసుపత్రిపై తాము దాడి చేయబోమనని ఐడీఎఫ్ తెలిపింది. దీంతో, అక్కడి అధికారులు హాస్పిటల్ ను ఖాళీ చేయిస్తున్నారు. హెజ్ బొల్లా ఆర్థిక కార్యకాలాపాలకు ఆర్థికంగా అండగా ఉండే ప్రజలు వెంటనే వెళ్లిపోవాలని ఐడీఎఫ్ ప్రకటించింది. లెబనాన్ వ్యాప్తంగా ఉన్న 'అల్ ఖర్ద్ అల్ హసన్' బ్రాంచీలను లక్ష్యంగా ఇజ్రాయెల్ దాడులు చేస్తోంది. కాగా.. అల్ ఖర్ద్ అల్ హసన్ గ్రూపు హెజ్ బొల్లాకు నిధులు సమర్పిస్తోంది. దానికి దాదాపు 30 బ్రాంచీలు ఉన్నాయి. అవన్నీ బీరూట్ లోని రద్దీ ప్రాంతంలో ఉండటంతో ఆందోళనలు నెలకొన్నాయి.


## తైవాన్ దిగ్బంధం లక్ష్యంగా

# చైనా సైనిక విన్యాసాలు!



తైవాన్ దిగ్బంధం లక్ష్యంగా చైనా సైనిక విన్యాసాలుబీజింగ్ తైవాన్ ద్వీపం చుట్టూ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) కి చెందిన సంయుక్త ఆర్మీ, నేవీ, వైమానిక, రాకెట్ ఫోర్స్ దళాల విన్యాసాలను ప్రారంభించినట్టు చైనా సైనిక ప్రతినిధి సోమవారం ప్రకటించాడు. ఈ మిశ్రమ విన్యాసాలు చైనా బలగాల ఉమ్మడి సామర్థ్యాలను పరీక్షిస్తాయని, తైవాన్ ద్వీపంలోని వేర్పాటువాద శక్తులకు హెచ్చరికగా ఉపయోగపడతాయని పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ ఈస్టర్న్ థియేటర్ కమాండ్ ప్రతినిధి సీనియర్ కెప్టెన్ లి జి చెప్పాడు. "అక్టోబర్ 14న, పీఎల్ ఏ ఈస్టర్న్ థియేటర్ కమాండ్ తైవాన్ జలసంధి, ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో 'జాయింట్ స్వోర్డ్-2024బి' కోడ్ పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహించడానికి దాని సైన్యం, నౌకాదళం, వైమానిక దళం, రాకెట్ ఫోర్స్ దళాలను పంపుతోంది" అని లీ ప్రకటించాడు.నౌకలు, విమానాలు వివిధ దిశల నుండి తైవాన్‌కు చేరుకుని వివిధ శక్తులు సమన్వయాన్ని అభ్యసించడానికి వీలు కల్పిస్తాయి. ఈ విన్యాసాలు "సముద్ర-వాయు పోరాట-సన్నద్ధత పెట్రోలింగ్‌లు, కీలకమైన ఓడరేవులు, ప్రాంతాల దిగ్బంధనాలు, సముద్ర, భూ లక్ష్యాలపై దాడులు, అలాగే ఉమ్మడిగా సమగ్ర ఆధిపత్యాన్ని సాధించడం, థియేటర్ కమాండ్ దళాల ఉమ్మడి కార్యకలాపాల సామర్థ్యాలను పరీక్షించడం"పై దృష్టి పెడతాయని కెప్టెన్ జి ఆ ప్రకటనలో చెప్పాడు."ఈ డ్రిల్ 'తైవాన్ ఇండిపెండెన్స్' దళాల వేర్పాటువాద చర్యలకు వ్యతిరేకంగా కఠినమైన హెచ్చరికగా కూడా పనిచేస్తుంది," అని లి నొక్కిచెప్పాడు. "దేశ సార్వభౌమాధికారం, జాతీయ ఐక్యతను కాపాడటానికి" ఈ విన్యాసాలు అవసరమని ఆయన చెప్పాడు. తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ తైవాన్ చుట్టూ "25 పిఎల్ ఏ విమానాలు, 7 పిఎల్ ఏ నేవీ నౌకలు, 4 అధికారిక నౌకలు" పని చేస్తున్నాయని ప్రకటించింది. దానికి ప్రతిస్పందనగా తైవాన్ తన యుద్ధ విమానాలను, నౌకాదళ నౌకలను, క్షిపణి వ్యవస్థలను మోహరించింది.తైవాన్ నాయకుడు లై చింగ్-తే చేసిన "తైవాన్ స్వాతంత్ర్యం" ప్రకటనను చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఖండించిన కొద్ది రోజుల తర్వాత ఈ సైనిక విన్యాసాలు జరుగుతున్నాయి. గురువారం నాడు లై చింగ్-తే ఒక ప్రసంగంలో బీజిం గ్‌కు తైవాన్ ద్వీపంపై ఎటువంటి అధికారం లేదని, "తైవాన్‌కు ప్రాతి నిధ్యం వహించే హక్కు చైనాకు లేదు" అని లై నొక్కిచెప్పాడు. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మావో నింగ్ తన రాజకీయ ప్రయోజనాల కోసం తైవాన్ జలసంధిలో ఉద్రిక్తతలను రెచ్చగొట్టేలా లై ప్రకటనలు చేశారని విమర్శించాడు. లై వేర్పాటువాద ప్రకటనలను బీజింగ్ గతంలో ఖండించింది. 1949లో చైనీస్ అంతర్యుద్ధం ముగిసినప్పటి నుంచి కమ్యూనిస్టుల చేతిలో ఓడిపోయిన కోమింటాంగ్ దళాల చివరి అవశేషాలకు నిలయంగా వున్న తైవాన్ వాస్తవంగా స్వయం-పరిపాలనలో ఉంది. ప్రపంచంలో 12 దేశాలు మాత్రమే ఈ ద్వీపాన్ని సార్వభౌమ దేశంగా గుర్తించాయి. బీజింగ్ వన్-చైనా సూత్రాన్ని కొనసాగిస్తుంది. తైవాన్‌ను చైనా భూభాగంతో విడదీయరాని భాగమని చైనా పరిగణిస్తుంది.

# ఆగని డ్రాగన్ కవ్వింపు చర్యలు.. తైవాన్ సమీపంలో ఫైర్ డ్రిల్..!



తైవాన్ జలసంధిలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇటీవల తైవాన్ చుట్టూ బీజింగ్‌కు చెందిన 153 యుద్ధ విమానాలు చక్కర్లు కొట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాజాగా చైనాలోని దక్షిణ ఫుజియాన్ ప్రావిన్స్ తీరంలో పీఎల్ఏ దళాలు లైవ్ ఫైర్- డ్రిల్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ ప్రాంతం తైవాన్‌కు అత్యంత సమీపంలో ఉండటం గమనార్హం. చైనాకు చెందిన మారిటైమ్ సేఫ్టీ అడ్మినిస్ట్రేషన్ దీనిపై సమాచారం ఇస్తూ.. "ఫుజియాన్ ప్రావిన్స్‌లోని పింగ్టాన్ దీవుల సమీపంలో ఉదయం 9 గంటల నుంచి ఒంటి గంట వరకు లైవ్ ఫైర్ డ్రిల్ జరుగనుంది. నౌకలు ఆ ప్రాంతానికి దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నాం" అని పేర్కొంది. అంతకు మించి ఎటువంటి వివరాలను వెల్లడించలేదు. ఇవి చైనా వార్షిక యుద్ధ విన్యాసాల్లో భాగమని, వాటిని జాగ్రత్తగా గమనిస్తున్నామని తైవాన్ రక్షణ మంత్రిత్వశాఖ పేర్కొంది. ఈ చర్యలతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగే అవకాశాలను తోసిపుచ్చలేమని వెల్లడించింది. భాగమని బీజింగ్ ఎప్పటి నుంచో వాదిస్తోంది. ఇటీవల ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. గతవారం తమ దేశం చుట్టూ 153 చైనా సైనిక విమానాలుచక్కర్లు కొట్టినట్లు తైవాన్ రక్షణశాఖ వెల్లడించింది. ఇదే సమయంలో యుద్ధానికి సిద్ధం కావాలని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తమ దళాలకు పిలుపునిచ్చినట్లు అక్కడి మీడియా సంస్థలు పేర్కొన్నాయి.

# 'విద్యుత్ యుగం' అగ్రగామిగా చైనా

ప్రపంచ ఇంధన మార్కెట్ చైనా నేతృత్వంలోని కొత్త 'విద్యుత్ యుగం'లోకి ప్రవేశిస్తోందని, దశాబ్దం చివరి నాటికి శిలాజ ఇంధన డిమాండ్ గరిష్ఠ స్థాయికి చేరుకుంటుందని ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఈఏ) తెలిపింది. పరిశ్రమలు, ఎలక్ట్రిక్ వాహనాలు, డేటా సెంటర్ల ద్వారా బ్యాటరీలు, సోలార్ ప్యానెల్‌ల ఉత్పత్తి పెరగడంతో స్వచ్ఛమైన శక్తి ఉత్పత్తి 'అపూర్వమైన వేగం'తో పురోగమిస్తున్నదని బుధవారం ప్రచురించిన వార్షిక వరల్డ్ ఎనర్జీ ఔట్‌లుక్‌లో ఐఈఏ పేర్కొంది.ప్రపంచంలోని అగ్ర చమురు వినియోగదారుల్లో ఒకరిగా మిగిలిపోయినప్పటికీ, 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా వ్యవస్థాపించిన మొత్తం పునరుత్పాదక శక్తి సామర్థ్యంలో చైనా దాదాపు 60 శాతం వాటాను కలిగి ఉంటుందని ఐఈఏ పేర్కొంది. చైనా సౌర ఉత్పత్తి మాత్రమే రాబోయే దశాబ్దం నాటికి అమెరికా మొత్తం విద్యుత్ డిమాండ్‌ను అధిగమించే అవకాశం ఉంది. ఐఈఏ ప్రకారం, ఉక్రెయిన్, మధ్యప్రాచ్యంలోని సంఘర్షణలు ప్రపంచ ఇంధన వ్యవస్థపై ఒత్తిడిని పెంచటం వల్ల 'క్లీనర్, మరింత సురక్షితమైన సాంకేతికతల' అభివృద్ధిని వేగవంతం చేయడానికి పెట్టుబడి అవసరాన్ని బహిర్గతం చేశాయి."ఇందన చరిత్రలో, మేము బొగ్గు యుగం, చమురు యగాన్ని చూశాం" అని ఐఈఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాతిహ్ బిరోల్ వివరించాడు. 'మేము ఇప్పుడు విద్యుత్ యుగంలోకి వేగంగా కదులుతున్నాం. ఇది ప్రపంచ ఇంధన వ్యవస్థ ముందుకు సాగడాన్ని నిర్వచిస్తుంది. ఇది ఎక్కువగా విద్యుత్తు స్వచ్ఛమైన వనరులపై ఆధారపడి ఉంటుంది' అని ఆయన చెప్పాడు. గతేడాది ప్రపంచ వ్యాప్తంగా 560 గిగావాట్ల (జిడబ్ల్యూ) కంటే ఎక్కువ పునరుత్పాదక శక్తి సామర్థ్యంతో సహా, రికార్డు స్థాయిలో క్లీన్ ఎనర్జీ



వచ్చిం దని ఐఈఏ తెలిపింది. ప్రపంచ వ్యాప్తంగా క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఏటా దాదాపు 2 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడి పెడుతున్నారని, శిలాజ ఇంధనాలపై పెట్టుబడి పెట్టే మొత్తం దాదాపు రెట్టింపు అవుతుందని పారిస్ ఆధారిత సంస్థ తెలిపింది."అనేక దేశాల్లో ఆసక్తిని పెంచుతున్న అణుశక్తితో కలిసి, తక్కువ ఉద్గారాల మూలాలు 2030కి ముందు ప్రపంచంలోని విద్యుత్‌లో సగానికి పైగా ఉత్పత్తి చేయడానికి సిద్ధంగా ఉన్నాయి" అని నివేదిక పేర్కొంది. అదే సమయంలో, ఐఈఏ ప్రకారం, శిలాజ ఇంధనాల కోసం డిమాండ్ ఇప్పటికీ దశాబ్దం చివరి నాటికి గరిష్ఠ స్థాయికి చేరుకోవచ్చని అంచనా వేయబడింది. ఎందుకంటే స్వచ్ఛమైన శక్తి విస్తరణ, సాంకేతికతలు దేశాల్లో ఏకరీతిగా లేదు.' 'క్లీన్ ఎనర్జీ ట్రాన్సిషన్స్ వెనుక పెరుగుతున్న మొమెంటం' ఉన్నప్పటికీ, 2050 నాటికి కార్బన్ న్యూట్రల్‌గా మారాలనే లక్ష్యంతో సాగుతున్న ప్రపంచం 'ఆ సదిశకు ఇంకా చాలా దూరంలో ఉంది' అని ఐఈఏ తెలిపింది.

## ఫోన్‌లో నెట్‌వర్క్ సరిగ్గా లేకపోవడానికి

# కారణాలు ఇవే.. ఇలా చేయండి



ప్రస్తుతం చాలా మంది స్మార్ట్‌ఫోన్‌లు వాడుతున్నారు. ఆఫీస్ వర్క్ దగ్గర్నుంచి పర్సనల్ వర్క్ వరకు ఫోన్ నే వినియోగిస్తున్నారు. దీని సహాయంతో మీరు కాల్స్‌లో మాట్లాడవచ్చు. అలాగే ఇంటర్నెట్‌ను బ్రౌజ్ చేయవచ్చు. కానీ, కొన్నిసార్లు ఫోన్‌లో నెట్‌వర్క్ సమస్య తలెత్తుతుంది. నెట్‌వర్క్ సమస్య నేడు చాలా మంది అనుభవిస్తున్నారు. అప్పుడు మీ ముఖ్యమైన పని ఆగిపోతుంది. నెట్‌వర్క్ లేకపోవడం ప్రధాన కారణాల గురించి తెలుసుకుందాం. మీ ఫోన్ నెట్‌వర్క్‌ను ఎలా పెంచుకోవాలో తెలుసుకుందాం. స్మార్ట్‌ఫోన్ నెట్‌వర్క్ సరిగ్గా లేకుంటే ఫోన్ యాంటెన్నా దెబ్బతిన్న కారణంగా సంభవించవచ్చు. దీంతో ఫోన్ సిగ్నల్ బలహీనపడుతుంది. ఇది కాకుండా, కొన్నిసార్లు లిఫ్ట్‌లో ఉండటం వల్ల కూడా ఫోన్‌లో నెట్‌వర్క్ సమస్యలు తలెత్తుతాయి.

కొన్నిసార్లు ఫోన్ సాఫ్ట్‌వేర్‌లో ఒక బగ్ ఉంటుంది. ఇది నెట్‌వర్క్ సంబంధిత సమస్యలను కలిగిస్తుంది. మీ ఫోన్ సాఫ్ట్‌వేర్ అప్‌డేట్ కాకపోతే నెట్‌వర్క్ సమస్య ఉండవచ్చు. అందుకే ఎప్పటికప్పుడు అప్ డేట్ ఉందో లేదో చెక్ చేసుకోవాలి. కొన్నిసార్లు భవనాలు, మెటల్ వస్తువులు లేదా ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల గోడలు నెట్వర్క్ సిగ్నల్‌తో జోక్యం చేసుకోవచ్చు.

కొన్ని చోట్ల నెట్‌వర్క్ కవరేజీ సరిగా లేకపోవడంతో ఫోన్ సిగ్నల్ బలహీనంగా ఉంది. కార్డ్ కారణంగా ఫోన్‌లో నెట్‌వర్క్ సమస్యలు కూడా ఉండవచ్చు. మీ %జా×వీ% కార్డ్ వదులుగా లేదా దెబ్బతిన్నట్లయితే, నెట్‌వర్క్ సరిగ్గా ఉండదు. అటువంటి పరిస్థితిలో మీరు సిమ్ కార్డ్‌ని తనిఖీ చేసి, అదే నంబర్‌తో వేరే సిమ్‌ని కొనుగోలు చేయాలి.

# ఉద్రిక్తతల నడుమ ఉక్రెయిన్‌కు అమెరికా రక్షణ మంత్రి



కీవ్: రష్యాతో కొనసాగుతున్న ఉద్రిక్తతల నడుమ అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ఉక్రెయిన్ రాజధాని కీవ్ చేరుకున్నారు. ఉక్రెయిన్ భద్రతకు అమెరికా కట్టుబడి ఉందని ఆయన పునరుద్ఘాటించారు. ఈ పర్యటనలో లాయిడ్ ఆస్టిన్ ఉక్రేనియన్ నేతలతో ఉన్నత స్థాయి చర్చల్లో పాల్గొంటారు. తన పర్యటన సందర్భంగా ఆస్టిన్ ఒక ట్విట్టర్ పోస్టులో 'అంతర్జాతీయ సమాజంతో పాటు యునైటెడ్ స్టేట్స్ ఉక్రెయిన్‌కు అండగా నిలుస్తుందని తెలియజేయడానికే తాను నాల్గవసారి ఉక్రెయిన్‌కు తిరిగి వచ్చానని' తెలిపారు. మరోవైపు రక్షణ కార్యదర్శి లాయిడ్ జె. ఆస్టిన్ ఉక్రెయిన్‌కు చేరుకున్నారని, ఉక్రెయిన్ స్వాతంత్ర్య పోరాటానికి యునైటెడ్ స్టేట్స్ మద్దతును పునరుద్ఘాటించారని పెంటగాన్ ఒక ప్రకటనలో పేర్కొంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215